Reg. No. 1118.

Founder: K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

31552

విడిపత్రిక అణా

Editor: S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, THURSDAY, 20-8-42 * No. 135

బ్రిటను క్షేమముకొరకే నా ఉద్యమం ఉద్దేశింప బడినది

దీనిసత్యమును భవిష్యత్తు రుజువుచేయునని మహాత్ముని విశ్వాసము

తనపై విశ్వాసము కోల్పోవుచున్న ఆంగ్లమిత్రులకు మహాత్ముని విజ్ఞప్తి

ఒక ఆంగ్లమిత్రునకు గాంధిమహాత్మునకు జరిగిన ఉత్తర ప్రత్యుత్తరములు

కలకత్తా, ఆగస్టు 17:—

[ఒక ఆంగ్లమిత్రుడు గాంధిమహాత్మునకు వ్రాసినలేఖ అందులకు మహాత్ముని ప్రత్యుత్తరము 16 వ తేదిని వెలువడవలసిన హరిజనపత్రికలో ప్రకటింప ఉద్దేశింపబడెను. కాని హరిజనపత్రిక నిలిచిపోవుటచే అట్లు జరుగలేదు. ఈ ఉత్తర ప్రత్యుత్తరములు ఈ దిగువ ప్రకటింపబడినవి.]

ఆంగ్లమిత్రుడు వ్రాసిన లేఖలో యీలా నున్నది.

"కాంగ్రెసువారి టువంటి తీర్మానము నుచేయుటకు గల ముఖ్యకారణములన్నిటిని నేను స్పష్టముగా తెలుసుకొనగలుగుటకు నెహ్రూగారు నాకు చాలా సహాయముచేశారు. దీనినిగురించి నేను ఇంగ్లాండులోని ప్రజలలో కలిగిన భావప్రధానమైన మూలాధారమును న్యూ స్టేట్సుమను పత్రిక సంపాదకునికంటె హెచ్చుగా నెహ్రూగారు పైతము పూహించగలుగతారన్నకమ్మకము నాకు లేదు. యుద్ధంవల్ల వాతావరణం మారినది. యుద్ధసంబంధమైన వాతావరణము యుద్ధముతో సంబంధముగల ప్రజల మనస్సులలో దుర్నయమును వృద్ధిపొందిస్తూనే వుంటుంది. నైతిక పరిమితులకు భంగము కలిగినప్పుడు అనేక కుచ్చితమార్గములలో ప్రజల మనసులు పరుగెత్తుతూ వుంటాయి. బ్రిటను దేశీయులు మూడేళ్లనుంచి జర్మనీ యిటలీ దేశాలవారితో యుద్ధము చేస్తున్నారు. ఈ మూడేళ్లలోను ఒక సంవత్సరములో బ్రిటను దేశీయులకొక్కరికి మాత్రమే మిక్కిలి దుర్భరములన్న అశ్రుత పూర్వములున్ను అయిన కష్టములు కలిగాయి. ఇటీవల కొన్ని నెలల నుంచి బ్రిటనుమీద శత్రువుల విమానాలదాడులు చాలా తక్కువగానే వున్నాయిగాని యుద్ధము వల్ల కలిగే కష్టనష్టములు బ్రిటను దేశీయులకును తొలగలేదు. చివరకు యేమవుతుందో యిప్పుడుకూడా అయోమయంగానే వుంది. చివరకు మిత్రమండలికే జయముకలుగుతుందని మీకు గట్టి నమ్మకము కలిగివుండవచ్చును. యుద్ధము ముగిసేవరకు దీనికి తగిన నిదర్శనము యెవరికిన్నీ లభించదనే నేను నమ్ముతున్నాను. బ్రిటను దేశమును నాశనము చేస్తానని హిట్లరు చెబుతున్నాడు. హిట్లరుకు జయముకలిగితే అతడు తప్పకుండా బ్రిటను దేశమును నాశనము చేస్తాడని బ్రిటను దేశీయులందరున్ను గట్టిగా నమ్ముతున్నారు.

క్రూరమైన కత్తిపోటు

భారతస్వాతంత్ర్యమును గురించి బ్రిటనులో ప్రజల కెటువంటి అభిప్రాయములున్నప్పటికిన్నీ యిప్పుడు భారత కాంగ్రెసును నడిపిస్తున్నవారు చేసిన సూచనలు మిక్కిలి క్రూరమైన కత్తిపోటుల వంటివే అని బ్రిటనులో ప్రజలందరున్నూ కూడా యిప్పుడు తలుస్తున్నారు. నేను దాపరికము లేకుండా మీకు తెలుపుతున్నాను. 1930 లో భారతీయులకు మిత్రులుగావున్న బవు, లాంకషైరులలోని స్త్రీలన్ను పురుషులున్ను కపటమిత్రులు కారని నేను రూఢిగా చెప్పగలను. ఇండియాకు స్వాతంత్ర్యము నియ్యవలెనని వారు మొదటినుంచీ కూడా కోరుతూనేవున్నారు. వీరందరూకూడా యిప్పుడు మిమ్ములను కాంగ్రెసువారిని మిక్కిలి తీవ్రముగా దూషిస్తున్నారు. మిక్కిలి క్రూరులైన శత్రువులవల్ల తమకు ప్రాణాపాయము కలుగనున్న సమయములో మీరుకూడా ఆ యువుపట్టులో మరిపకపోటు పొడిచారని వారందరున్నూ మిమ్ములను దూషిస్తున్నారు. మిమ్ములను దూషించవలెనని చర్చిలు క్రిప్సు అమెరికాగార్లు వారికి బోధించడంవల్ల వారు మిమ్ములను దూషించడము లేదు. వారాలాగు నమ్ముతున్నందువనే వారు దూషిస్తున్నారు. క్రిప్సుగారిప్పుడీరీతిగా ప్రకటన చేసినందుకు నేను చాలా విచారిస్తున్న మాట నిజమేగాని నేనిప్పుడు బ్రిటనులో వుండినయడల నిజస్థితి నాకు తెలియుట కవకాశముండదు గనక నేనుకూడా అటువంటి ప్రకటనానే చేసియుందును. నేను యిండియాలో వుండుటవల్ల మీరున్ను నెహ్రూగారున్నూ యితరమిత్రులున్ను తెలిపిన సంగతులవల్ల నేను నిజస్థితిని తెలుసుకోగలుగుతున్నాను.

సత్యాగ్రహము జరుగక తప్పనియెడల జరగనియ్యండి. మీకు బ్రిటనులో చాలా మంచిస్నేహితులున్నారు. వారివినాశమునకిదికూడా సహాయకమవుతుందని వారనుకుంటున్నారుగనుక దీనిని మీరు ప్రారంభించుటయేకారణాలవల్ల తప్పనిసరిగా యేర్పడ్డదో ఆకారణాలను వారు తెలుసుకొనేనిమిత్తం ముందుగా మీరు వాటిని ప్రకటించవలెనని కోరుతున్నాను. దీనిని ప్రారంభించవలసివచ్చినందుకు మీ మనసులో దారుణమైన పరితాపము కలుగుతున్నదన్న విషయము వారికి స్పష్టముగా తెలియవలెను. మీ రీలాగు నిర్ణయించుటవల్ల చీనా రష్యా బ్రిటను దేశములకు చాలా హాని కలుగుతుందన్న సంగతి మీకు తెలిసివున్నప్పటికి లెక్కచెయ్యకుండా మీ రీలాగుచేస్తున్నారన్న దురభిప్రాయము యీ దేశాలవారికి కలుగుతున్నందుకు నేను చాలా విచారిస్తున్నాను. నేను దాపరికము లేకుండా యీ సంగతులన్నిటిని మీకు తెలిపినందుకు మీరు నన్ను క్షమించవలెను. ఈ భారమును నేనుకూడా మీతో పాటు వహించగోరుతున్నాను.

గాంధిమహాత్ముని లేఖ

ఈ మిత్రునకు గాంధిమహాత్ము డీరీతిగా జవాబు వ్రాశాడు.—

"ఈ ఆంగ్లప్రముఖుడు నా కొక విఖ్యాతుడైన మిత్రుడు. ఇండియాకు ముఖ్యస్నేహితులైన ఆంగ్లేయులలో ఇతడొకడు. ఈ లేఖలో యితడు తన అభిప్రాయములను నిష్కపటముగా మృదువాక్యములలో వెల్లడించాడు గనుక నేను కూడా నిష్కపటముగా మృదువాక్యములలోనే యితనికి జవాబు వ్రాయవలెను. బ్రిటను దేశమువారి భావములను గురించి యితడు వ్రాసినదంతయు నిజమే - అని నేను చెప్పగలను. నేనున్ను కాంగ్రెసువారున్నూ చేయదలచిన కార్యములవల్ల తనకు కలుగుతున్న అపారమైన సంతాపమును వెల్లడిస్తూ అగాతా హరిజనుగారు నాకు చాలా తంతివార్తలను పంపుతూనేవున్నారు. ఆమెకు ఆరోగ్యము మిప్పుడు సరిగా లేనప్పటికిన్ని బ్రిటను దేశీయుల మనసులలో కలిగిన దురభిప్రాయములను తొలగించుట కిప్పుడు కూడా ఆమె చాలా శ్రద్ధగా పనిచేస్తూనే వున్నది. ఇంగ్లాండులో బాగ్యత గల రాజకీయనాయకులందరికి యీమెయందు చాలా గౌరవమున్నది. ఈమె వారిందరినిన్నీ మాచి భారత స్వాతంత్ర్యమును గురించి వారితో వాదిస్తూనే వుంది. ఆమెసలహాను వారెవ్వరున్ను కూడా విననము లేదు. నా మాటయందు న్ను నాయందున్ను బ్రిటను దేశములో అధికమైన విశ్వాసము గలవారికందరికిన్నీ కూడా యిపుడాయా విశ్వాసము పూర్తిగా తొలగినట్లు కనబడుతున్నది. దీనికి తగినకారణము నాకు తెలియుటలేదు గనుక నేను మళ్లీ వారికి విశ్వాసము కలిగేలాగు చేయుటకు వీలులేదు. ప్రస్తుతము నేను నాపైని తమకు సద్భావము తొలగలేదన్న వాగ్దానముతో నేర్పాటుపొందవలెను. నాకు మోక్షం కన్పిస్తుందని చెప్పినాకూడా నామీద యితరులకు కలిగిన విశ్వాసములను పోగొట్టుకొనుటకు నే నంగీకరించను. కాని ఉత్తమస్థుని (క్రెడిటును) మేలుకొరకు ఒక్కప్పుడు అధమస్థుడు పరపతిని గోల్పోవుటకు కూడా అంగీకరించవలసివస్తుంది.

నేను మొదట నా కుటుంబమువారితోనే సహాయనిరాకరణపద్ధతిని ప్రారంభించాను. వారి మేలుకోసమే నే నాలాగు చేశాను. కనుక అందువలన కలిగిన ఫలితములకు నేను విచారపడలేదు. ఇది మేలుకొరకే అని వారుకూడా కొందరు శీఘ్రముగా, కొందరు ఆలస్యముగాను తెలుసుకోగలిగారు. సత్యము ప్రేమ యివి రెండున్నూ కొన్ని సమయములలో మిక్కిలి దుస్సహములుగాను కఠినములుగాను వుంటాయిగాని సాధారణముగా ఇవి చాలా సౌమ్యముగానే వుంటాయి.

నిర్మలమైన స్నేహముయొక్క శక్తి

ఏవిధమైన గలభాయున్ను జరుగకుండానే యీ సంఘర్షణమును ముగించుటకు తగిన మార్గములకు కనిపెట్టుటకు నేను చాలా రోజులు నిద్రాహారాలు లేకుండా ఆలోచించాను. బ్రిటిషువారు నిజస్థితిని తెలుసుకోగలుగుటకు సంఘర్షణము జరుగక తప్పదని నేను చివరకు నిశ్చయించాను. పరిశుద్ధమైన స్నేహభావముతోనే నేను పని చేస్తున్నాను. నా అభిప్రాయమే సరియైనదని క్రమక్రమముగా నెల్లడి అవుతుంది. కాని బ్రిటను దొరతనమువారు లక్షణమే కఠినవిధానమును అమలులో పెడతారు. అన్నివిధములైన కష్టములున్ను ప్రజలకుమాత్రమే కలుగుతాయి. చివరకు బ్రిటిషువారి నైతికశక్తికి దౌర్బల్యము కలుగుట నిశ్చయము. ఇప్పుడు సత్యాగ్రహమును జరుపనియెడల దొరతనమువారు దివాలా తీస్తారు. వారికి యుద్ధములో పరాజయము కూడా కలుగుతుంది. సత్యాగ్రహమును జరిపినయడల బ్రిటను దొరతనమువారు దివాలా తియ్యరు. వారి నైతికశక్తి చాలా అధికమవుతుంది. అందువల్ల వారికిన్నీ మిత్రమండలికిన్నీ యుద్ధములో జయముకూడా కలుగుతుంది ఇందులో పారమార్థికత్వమేమీ లేదు.

సత్యాగ్రహమువల్లనే యిండియాకు స్వాతంత్ర్యము లభిస్తుంది. ఇది అబద్ధమని యెవరున్ను చెప్పజాలరు. బ్రిటిషువారికి సహాయము చేయడమే యీ వుద్యమమును ప్రారంభించుటలో నా ముఖ్యోద్దేశము. నేనిలాగు చెపితే యిప్పుడెవరున్ను నమ్మరు. ఇది కేవలము అహంభావమని వారంటారు. పరితపిస్తున్న నా హృదయములో యిది కలిగింది గనుక నే నీలాగు చెప్పటకు లజ్జపడ నవసరములేదు. ఇదినిజమో అసత్యమో కాలమే నెల్లడిచేస్తుంది. చివరకు తీర్పు నాకే అనుకూలంగా వుంటుంది. ఇదినిశ్చయము హేతువుయొక్క సామ్యము అబద్ధము కాకచ్చును గాని హృదయముయొక్క సామ్యమెన్నడున్నూ అబద్ధము కాదు. (హిందు)

నాగపూరులో కొన్నిపత్రికల ఆపుదల

మరికొన్ని పత్రికలు వారం రోజులు ప్రచురణ మానును

ప్రభాత్ పత్రికనుండి ధరావత్తు కోరబడుట

నాగపూరు, ఆగస్టు 19:—

నాగపూరులో పత్రికా సంపాదకులు, యజమానులు సభజేసి యీక్రింది ప్రకటన గావించియున్నారు.

నాగపూరులోని పత్రికల సంపాదకులు, యజమానులు నేటిసభలో జరిపిన చర్చల ఫలితముగా యీక్రిందినిర్ణయములు జరిగెను. పత్రికలపై ప్రభుత్వ మిటీవల విధించిన నిర్బంధ ఉత్తరువులపట్ల అసమ్మతి తెలిపేందుకు యీక్రింది పత్రికల ప్రచురణ వెంటనే ఆపుచేయుటకు నిశ్చయింపబడెను. అవి నాగపూరు పైక్సు (ఆంగ్ల దినపత్రిక) భవితవ్య (మరాటి మాసపత్రిక) ఇండిపెండెంటో (ఆంగ్ల వారపత్రిక.)

ఈక్రింది పత్రికలు ఆగస్టు 23 వ తేదీనుండి ఒకవారం రోజులు అసమ్మతి సూచకముగా ప్రచురణ మానును.

నవభారత్ (హిందీ దినపత్రిక) మహారాష్ట్రి (మరాటి ద్వైవార పత్రిక) రాష్ట్రిదూత్ (మరాటి దినపత్రిక) హితవాద (ఇంగ్లీషు త్రైవారపత్రిక) న్యూఇండియా (ఆంగ్ల వారపత్రిక) దేశబంధు (మరాటి వారపత్రిక) ధోరం (ఆంగ్ల వారపత్రిక) ఈ పత్రికలింకా తరువాత ఎంతకాలం ఆపుచేయాలనే విషయంకూడా యజమానులు ఆలోచిస్తున్నారు.

గాంధీజీతో రాయబారాలు

జిన్నాగారు గాంధిగారితో రాయబారములను జరుపవలెనన్న వాక్యమును తీర్మానంనుంచి తీసివేస్తారని కొందరన్నారు. ఈవాక్యమును యింకొక రీతిగా వ్రాస్తారని మరికొందరన్నారు. "పైని తెలుపబడినరీతిగా తీర్మాన మామోదించబడి ప్రకటించబడిన యడల ముస్లీంలీగువారి నిశ్చితాభిప్రాయము కాంగ్రెసు వారికికూడా తెలుస్తుంది గనుక గాంధిగారితోను కాంగ్రెసువారితోను ప్రత్యేకముగా రాయబారములను జరుపుట అనవసరము. మొదటినుంచిన్ని కాంగ్రెసుపార్టీకిన్నీ ముస్లిములీగు పార్టీకిన్నీ మాత్రమె భిన్నాభిప్రాయాలు కలిగాయి. అని తొలగుటకి తీర్మానము సహాయక మవుతుంది గనక శాంతిమాతలు దీనిపైని ఆధారపడికాంగ్రెసుకున్ను ముస్లీములీగుకున్ను సమాధానమును కుదుర్చవచ్చును. ఈ వాక్యమును తీసివేయని యడల కొంతమందికి ఆసంతృప్తి కలుగుతుంది" అని సభ్యులలో కొందరు చెప్పారు.

సి. రాజగోపాలాచారిగారి సూచన

రాజగోపాలాచారిగారి సూచనను గురించిన్నీ అవష్టంభనమును తొల

(3 వ పేజి చూడుడు)

ప్రత్యేకాధికారముగల కోర్టులు

సాముదాయక జరిమానాలు

కొత్త ఆర్డినెన్సుల ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 19:—

నేడు రెండు ఆర్డినెన్సులు ప్రకటింపబడినవి. వీనిలో నొకటి స్పెషల్ క్రిమినల్ కోర్టుల ఆర్డినెన్సును సవరించుచున్నది. రెండవది 'సాముదాయక జరిమానాల' ఆర్డినెన్సును సవరించుచున్నది. రాష్ట్రములో అల్లరులు జరుగుచో, ఈ అల్లరులు చేసినవారిని విచారించుటకు ప్రత్యేకాధికారములు కల కోర్టుల నేర్పరుచునధికారము మొదటి ఆర్డినెన్సుద్వారా ప్రభుత్వమువారికి లభించుచున్నది.

బ్రిటిష్ ఇండియారక్షణకును, ప్రజాక్షేమమునకును, క్రమప్రభుత్వమునకును భంగము కలిగించు వారిపైనను, యుద్ధ నిర్వహణమునకు అంతరాయములు కలిగించువారిపైనను, సంఘ జీవితమునకు అవసరమగు సప్లయిలు, సర్వీసులు అందకుండ చేయువారిపైనను సాముదాయక జరిమానాలు విధించుటకు రెండవ ఆర్డినెన్సు అధికారమొసంగుచున్నది. (అ. ప్రె.)

దౌర్జన్యచర్యలను అణచుట

మద్రాసుప్రభుత్వ ప్రకటన

అధికారులను పూర్తిగవినియోగింప జిల్లాఅధికారులకు ఉత్తరువులు

మద్రాసు, ఆగస్టు 19:—

మదరాసు ప్రభుత్వమువారి క్రింది ప్రకటనను గావించుచున్నారు.

"ఈ మధ్యన జరుగుచున్న దౌర్జన్యచర్యలను, అల్లరులను ప్రభుత్వ అధికారమును సర్వ విధములా ఉపయోగించి అణచివైచ నిశ్చయించుకొనినారు. ప్రభుత్వ భవనములకు, టెలిగ్రాఫ్, టెలిఫోను రైల్వే సర్వీసులకే గాక, ప్రయివేటు వ్యక్తులకు గూడా గలిగిన నష్టమపారమై యుండవలెను. యుద్ధకాల శాసనములవల్ల జిల్లా మేజస్ట్రేటులు కొంగబడిన అధికారములను పూర్తిగా వినియోగించుకొనవలెనని ఉత్తర్వులిస్తబడినవి. మామూలు చట్టంవల్ల పీలుకాని కొన్ని నేరములకు మరణదండన, కొరడాదెబ్బల శిక్ష వర్తింపచేయుటకు ఏర్పాటులు చేయబడినవి. భారతరక్షణ నిబంధన 85 ప్రకారం రైల్వేలు, కాల్వలు, తంతి టెలిఫోను వైర్లపైనను ప్రభుత్వ ఆస్తిపైనను జరుపు దాడులు ఈ నేరముక్రింద వచ్చును.

సాముదాయక జరిమానాలు

బ్రిటిషు ఇండియా రక్షణకుగాని యుద్ధయత్న సౌకర్యమునకుగాని వ్యతిరేకముగ పనిచేయువారిపైనను, వారి కార్యక్షేత్రమిచ్చువారిపైనను సాముదాయక జరిమానా విధించు ఆర్డినెన్సు అవసరమైన వర్తింపచేయబడును. జిల్లా మేజస్ట్రేటు లిట్టి సందర్భమును ప్రభుత్వమునకు విన్నవించుకొనవలెను. క్రిమినల్ లా అమెండుమెంటు యాక్టుక్రింద బసంగబడిన అధికారమును పూర్తిగా చలాయింపబడును. నేరస్థుల పట్టియిచ్చుటలో ప్రభుత్వమునకు ప్రజలు సహాయముచేయ మరల గోరుచున్నారు.

మద్యనిషేధ సవరణ బిల్లు

శిక్షల హెచ్చింపు

మదరాసు, ఆగస్టు 19:—

ప్రభుత్వంవారు 18 వ తేదీ ఫోర్టుసెంటు జార్జిగెజెటులో ఇలా ప్రకటించారు:—

దొంగతనంగా సారాయిపండి, చేర వేస్తూన్న కేసులు హెచ్చినవి. మితిమీరుచున్న ఈ చెడునును అడ్డుట అవసరం. 1937 మద్రాసు మద్యనిషేధచట్టం ప్రకారం ఆరునెలలు శిక్షగాని వెయ్యిరూపాయలుగాని రెండుగాని విధించవచ్చు. ఇప్పుడు ఈబిల్లు ప్రకారం రెండేండ్లు శిక్షగాని రూ 5,000 జరిమానాగాని, రెండూగాని విధించవచ్చు.

తిరుపతిలో లాఠీఛార్జి

చెన్నరాష్ట్రములో పెక్కుచోట్ల హర్తాల్

గత 24 గంటలలో కాల్పులు లేవు

విల్లిపురం తాలూకాలో నిరశనదీక్ష

మదరాసు, ఆగస్టు 20:—

మదరాసు ప్రభుత్వం వారి క్రింది ప్రకటనను జేయుచున్నారు: గత 24 గంటలలో పోలీసుల నుపాకుల కాల్పులు జరుగలేదు. ప్రజలు ఉత్తరువులు వినకపోవుటవల్ల, చెదరగొట్టబడుటకు కొన్నిచోట్ల లాఠీఛార్జీలు జరిగెను.

తిరుపతిలో లాఠీఛార్జీ

చిత్తూరుజిల్లా తిరుపతిలో ప్రభుత్వ ఉత్తరువుకు వ్యతిరేకముగా ఒకసభ ఏర్పాటు చేయబడెను. అప్పుడు లాఠీఛార్జి జరిగెను. ముష్టరికి దెబ్బలు తగిలెను.

రాష్ట్రములో హరతాళములు

చెన్నరాష్ట్రమందు చాలాచోట్లనుండి వివిధవిధముల హరతాళములు సగము సగము సమ్మెలు ఈరోజు జరుగుచున్నట్లు వార్తలు వచ్చినవి. వాటివల్ల పెద్ద అల్లరులేమీ జరుగలేదు.

పాఠశాలలు-విద్యార్థులు

కాలేజీలందును, పాఠశాలలందును పరిస్థితులు దారికి వచ్చుచున్నవి. మదరాసు నగరములో స్కూళ్లన్నియు మామూలుగా పనిచేయుచున్నవి.

విళ్లుపురం తాలూకా గ్రామస్థుల నిరశనవ్రతం

కాంగ్రెసు నాయకులయడ సానుభూతి కన్పర్చుటకు విళ్లుపురం తాలూకాయందలి కొందరు గ్రామస్థులు నిరాహారదీక్షను పూనినట్లు తెలియుచున్నది.

కలపదుకాణానికి నిప్పుపెట్టు ప్రయత్నం

పొల్లాచ్చిగ్రామంలో నొక కలపదుకాణము నిప్పుపెట్టు ప్రయత్నము జరిగెను. కాని నష్టమేమీ లేదు.

9 జిల్లాలలో విశేషసంఘటనలు లేవు.

క్రిస్టియన్ కాలేజి విద్యార్థుల సమ్మె

మదరాసు, ఆగస్టు 20:—

19 వ తేదీన తాంబరం కాలేజి విద్యార్థులు సమ్మె సాగించిరి. ఇతర కళాశాలలు పాఠశాలలందు హాజరుపట్టీ సుమారుగనున్నది.

నేనీలాగు చెపితే యిప్పుడెవరున్ను నమ్మరు. ఇది కేవలము అహంభావమని వారంటారు. పరితపిస్తున్న నా హృదయములో యిది కలిగింది గనుకనే నీలాగు చెప్పటకు లజ్జపడ నవసరములేదు. ఇదినిజమో అసత్యమో కాలమే నెల్లడిచేస్తుంది. చివరకు తీర్పు నాకే అనుకూలంగా వుంటుంది. ఇదినిశ్చయము హేతువుయొక్క సామ్యము అబద్ధము కాకచ్చును గాని హృదయముయొక్క సామ్యమెన్నడున్నూ అబద్ధము కాదు. (హిందు)





గంటలపంచాంగం

చిత్రభాను సం॥ శ్రావణ శు॥ దశమి
1942 సం॥ ఆగస్టు 21 శుక్రవారం
శు॥ ద రా 8-30 జ్యే ప 1-3వర్జ్యంలేదు.
శు॥ ఏకాదశి ఆగస్టు 22 శనివారం
శు॥ ఏ సా 6-2 మూ ప 11-23 వర్జ్యం
ప 9-54 మొ 11-23 కు.

ఆంధ్రపత్రిక
1942-వ సం॥ ఆగస్టు 20 తేది
గురువారము

ఇంగ్లండులో ఇండియా ధనము

రిజర్వు బ్యాంకువారు ఇటీవల ప్రకటించిన నివేదికను జూడగా గత జూలైమాసాంత్యమునకు 287 కోట్ల భారతీయుల సొమ్మును ఆంగ్లదేశమున బ్రిటిషుదేశము ఋణపత్రములయందు నిలువజేసి యుంచినటుల గన్పించుచున్నది. ఇది యంతయు భారతదేశము విదేశవాణిజ్యమున సంపాదించిన లాభములనియు, నిజమగు నిలువ యనియును తలంపరాదు. ఇండియానుండి విదేశముల కెగుమతి యగు సరకులకు విదేశములనుండి రావలసిన సొమ్మునకు చెలామణి నిబంధనల నేర్పరచియు, దిగుమతులతగ్గించియు, వాణిజ్యసంబంధమగు రాబడులయందు గూడ కొంత విదేశపు చెలామణిని ప్రభుత్వమువారు మిగుల్చుచున్న విషయము నిజమే. కాని పై నిలువయం దట్టి మొత్తము చాలతక్కువ. ప్రస్తుతము యుద్ధకార్యములకుగాను బ్రిటిష్ ప్రభుత్వ మీదేశమున చాలకొనుగోళ్లను చేయుచున్నది. వానికి చెల్లించబడిన మొత్తమును ప్రభుత్వమువారు బ్రిటిషు ఋణపత్రముల యందే నెచ్చించి యుంచుచున్నారు. రిజర్వు బ్యాంకు శాసనప్రకారము, బంగారు, వెండి మొదలగు వానితోబాటు, బ్రిటిషు ప్రభుత్వ ఋణపత్రములను గూడ హామీగా నిడుకొని, రిజర్వుబ్యాంకువారు ఈ దేశమున కరెన్సీనోట్లను జారీచేయవచ్చును. రిజర్వుబ్యాంకువారిపుడా యధికారము నుపయోగించుకొని, నదరు స్టర్లింగు పత్రములకు సరిసమానమగు మొత్తములకు కరెన్సీనోట్లు ఇచటిప్రజలకు ఇచ్చుచుండిరి. ఇంతవరకును ఒక్క బ్రిటిషు దేశము మాత్రమే ఈ దేశమున యుద్ధపరికరముల కొనుచుండెను. ఇపుడు అమెరికను సేనలు గూడ ఈ దేశమున కరుదెంచుటచే, అమెరికా గూడ ఇచట సరకుల కొనవలసియుండును. అందుచే, ముందు ముందు బ్రిటనందలి భారత "నిలువ"ల పరిమాణము ఇంకను హెచ్చవచ్చును. దానితోబాటు ఈ మొత్తమును లాభకరముగ వినియోగించుటులనా యను సమస్య గూడ బయలుదేరుచున్నది.

రిజర్వు బ్యాంకు అధ్యక్షులగు సర్ జేమ్సు టెయిలర్ గారు ఈ విషయమై ప్రసంగించుచు, "ఈ నిలువలు, సంగ్రామానంతరము భారతదేశమున పునర్నిర్మాణమున కనవసరమగు ఖర్చులకు బాగుగ నుపకరించు" ననియు, అపుడు 'బ్రిటిషు దేశమునందు గావింపవలసిన కొనుగోళ్లకు వెచ్చించుకొనవచ్చు' ననియు నుడివిరి. కాని, ఆ పద్ధతి భారతదేశమునకు లాభకరమా యను విషయము చాల సంశయాస్పదము. గతసంగ్రామాంత్యమున గూడ భారతదేశమున కిప్పటివలెనే ఆంగ్లదేశమున చాల సొమ్ము నిలువ తేలెను. కాని భారతమంత్రి ఆమొత్తమునంతను "రివర్సు కౌన్సిల్సు" పత్రముల విక్రయించు పద్ధతివలన చెల్లాచెదరు చేసి భారతదేశమునకు కోట్లకొలది నష్టము గల్గించెను. సంగ్రామానంతరమువరకు ఈ నిలువలను ఇదే విధముగ పెరుగనిచ్చిన యెడల, మరల అధికారులదే విధముగ దుబారా చేయవచ్చును. కనుక, ఈ లోపుననే ఈ నిలువలను దేశమునకు లాభకరమగు విధమున వెచ్చించుటవసరము. వానిలో భారత ప్రభుత్వమువారి మొత్తమును బ్రిటిషు అమెరికా దేశములనుండి యంత్రసామగ్రిని కొనుటకు వినియోగించి, ఈ దేశమున పెద్దపరిశ్రమల నెలకొల్పుటకు వెచ్చించుటుత్తమము. అది సాధ్యము గానిచో, ఆంగ్లదేశమున భారతదేశమున కింకను నిలిచియున్న పౌ 7.8 కోట్ల ఋణమును గూడ తీర్చివేయుట కుపయోగించుట మధ్యమము. గత వత్సరము ప్రభుత్వము వారి విధముగ నిలువ దేలిన మొత్తములతో రు 120 కోట్ల వరకు ఋణమును తీర్చియుండిరి. అటులనే ఇపుడు గూడ ఇంకను మిగిలియున్న ఋణమును తీర్చివేయవచ్చును. ఇది గాక మరికొంత సొమ్ము మిగులునో, దాని నీ దేశమునందలి రైల్వేలు మొదలగు వానియందు బ్రిటిషు దేశీయులు గావించిన పెట్టుబడులను తీర్చివేయుట కుపయోగింపవచ్చును. దీనివలన, భారతదేశము అనువత్సరము కోట్లకొలది సొమ్మును వడ్డీరూపమున బ్రిటనుకు చెల్లింపవలసిన అవసరము తప్పిపోవును.

అంతియకాక, విస్తారమగు సొమ్ము నీ విధముగ ఒక్క బ్రిటిషు చెలామణియందే పెట్టుబడి చేయుట వివేకము గూడ గాదు. సంగ్రామానంతరము, ఇతర దేశములతో పోల్చినయెడల బ్రిటిషు దేశపు చెలామణి విలువ తగ్గిపోవునని చాలమంది, అనుభవజ్ఞులగు అర్థశాస్త్రవేత్తలు దెలుపుచున్నారు. భారతదేశపు నిలువల నాచెలామణి యందే యుంచినయెడల సంగ్రామానంతరము చాల నష్టపోవలసి వచ్చును. అందుచే, ఈ నిలువలలో కొంత భాగమును అమెరికాదేశపు డాలరు చెలామణిలో నైన నిలువయుంచుట క్షేమకరము. సంగ్రామానంతరము ఒకవేళ భారతదేశము విదేశములనుండి చాల సరకులు కొనవలసి వచ్చినను, అవన్నియు ఆంగ్లదేశమునుండియే కొనబడునని తలంచుటకు వీలులేదు. వానిలో చాలభాగము అమెరికానుండి గూడ దిగుమతి చేసుకొనవలసి వచ్చును. కనుక, బ్రిటనునందలి భారతదేశపు నిలువసొమ్మును అమెరికాప్రభుత్వ పత్రములలో పెట్టుబడిచేయుట అనవసరమని అధికారులైనను చెప్పజాలరు.

అల్యూషియనులలో జపానుయుద్ధనావ ముంపు

వాషింగటను, ఆగస్టు 19:—

అమెరికా సం॥రా॥ నౌకాదళశాఖవారి ప్రకటన.—

"అల్యూషియనుదీవుల కూటమియొక్క పడమటిభాగమువద్ద ఒక జపానుయుద్ధనావను అమెరికను జలాంతర్గామి ముంచినది. దీనితో కలిసి ఇచ్చట మునిగిన జపానుయుద్ధనావలను నాలుగు తొమ్మిది. 11 జపాను యుద్ధనావలు నావలు దెబ్బతిన్నవి. ఈ శత్రునష్టమునకు కారణము అమెరికను జలాంతర్గాములే".

క్రాస్నోడారు ప్రదేశమును రష్యనులు ఖాళీచేసిరి

నవరాసిస్కువంకకు జర్మనులపురోగమనము

క్లెట్స్కయా ప్రదేశములో రష్యనులు వెనుకకుపోయిరి

మాస్కో, ఆగస్టు 20:—

కాకససురంగంలో క్రాస్నోడారుప్రదేశమును రష్యనులు ఖాళీచేసిరని రష్యనుప్రకటన తెలుపుచున్నది. ఇచ్చటినుండి వైరితిగాపోయి కాకసస పర్వతములను దాటి నల్లసముద్రపు రేవగు నవరాసిస్కును పట్టుకొనుటకు శత్రువుకు దారియేర్పడినది. శత్రువు కాకసస పర్వతములను సమీపించుచున్నాడు.

స్టాలినుగ్రాడురంగంలో క్లెట్స్కయాకు దక్షిణమున డాన్‌నదీప్రదేశములో రష్యనులు వెనుకకు తగ్గిరి.

కాకససు రంగం

లండను, ఆగస్టు 20:—

క్రాస్నోడారు ప్రదేశములో రష్యను సేనలు చుట్టుముట్టబడకుండ తప్పించుకొనుటకై వెనుకకుతగ్గవలసివచ్చెననియు, ఈప్రదేశము శత్రువశమగుటవల్ల నల్లసముద్రపురేవగు నవరాసిస్కుకు అపాయము హెచ్చినదనియు లండనులోని బ్రిటిషు ప్రభుత్వాధికారులు చెప్పిరి. ఖాళీచేయుటకుముందు రష్యను లిచ్చట జర్మను టాంకు దళములతోను కాల్బల దళములతోను అపార పరాక్రమముతో పోరు సాగించిరి. ఒక జర్మను పాయుధమోటారుదళము నామరూపములు లేకుండ పోయినది. కాకసుపర్వతములకు కొనిపోవు దారులవరకు జర్మనులు వచ్చిరి.

రష్యనుసైన్యమును ధ్వంసముచేయు యత్నము

క్రాస్నోడారు ప్రదేశములోనే కాకతూర్పున చెర్కెస్కు ప్యాటిగార్స్కు ప్రదేశములలోకూడా కాకసుపర్వతములను చేరుకొనుటయే శత్రుసంకల్పము. ఇట్టుడు ఆగ్నేయముగా పురోగమనముసాగింపకుండ ఈ రష్యనుసైన్యము అడు గడుగున అడ్డు తగులుచుండుటచేత దీనిని మొదట నాశనము చేయవలెనని శత్రువు పట్టుపట్టెను.

గ్రాజ్నీవంకకు జర్మను సేనలు

పెట్రోలుగనులుగల గ్రాజ్నీప్రదేశమునకు శత్రుభయము హెచ్చుచున్నదనియు, 150 మైళ్ల వాయవ్యమునన్న ప్యాటిగార్స్కు ప్రదేశమువరకు జర్మనులు వచ్చిరనియు రష్యను ప్రకటన తెలుపుచున్నది. రష్యను కాసాక్ సేన 300 మంది జర్మను సైనికులను సంహరించి జర్మనుదాడులను మరలించెను గాని క్రొత్త శత్రుసేన లిచ్చటకు విరివిగా వచ్చుచున్నవి.

రష్యా ప్రకటన

మాస్కో, ఆగస్టు 20:—

చివ్వరకు జరుపబడిన రష్యను ప్రకటనలో ఇట్లున్నదు:—

"స్టాలిన్‌గ్రాడురంగంలో కాటల్నికోవో కుత్తరమున జనుకపైపునుండి రష్యను సేనలలోదూరిన ఒక జర్మను పటాలము ధ్వంసమయినది.

క్లెట్స్కయాకు దక్షిణమున జర్మను టాంకులతోను కాల్బలములతోను తీవ్రమగు యుద్ధము సాగుచున్నది.

కాకసురంగంలో క్రాస్నోడారు ప్రదేశమునకు దక్షిణమున రష్యనులు స్వరక్షణార్థము పోరాడుచున్నారు."

స్టాలిన్గ్రాడు రంగం

మాస్కో, ఆగస్టు 19:—

ఉత్తరమునుండి స్టాలిన్‌గ్రాడు వచ్చు మార్గమున క్లెట్స్కయాకు దక్షిణమున జర్మనులు డాన్‌నదిని దాటినట్లు వార్తలు రాలేదుగాని ఒకచోట రష్యనులు కొంతదూరము వెనుకకుతగ్గి క్రొత్తస్థలములను ఆక్రమించినట్లు మాత్రము రష్యను ప్రకటనవల్ల తెలిసినది. అడుగు వెనుకకు వేయకముందు 800 మంది శత్రుసైనికులను రష్యనులు హతమొనరించిరి. ఒకచోట 700 మంది జర్మనులు హతులైరి. చాలా టాంకులను శత్రువు నష్టపరచుకొనెను. 3 సార్లు అధిక సంఖ్యాకమగు శత్రుసేన తరిమివేయబడెను. కాని చివరకు రష్యనులు వెనుకకు పోకతప్పినది కాదు.

కాటల్నికోవో ప్రదేశము

దక్షిణమునుండి స్టాలిన్‌గ్రాడుకు పోవు మార్గమున కాటల్నికోవో కుత్తరమున పోమవారము, మంగళవారము రాత్రి పగలు జరిగినయుద్ధములో చివరకు జర్మనులకు మంచి ఓటమి సంప్రాప్తమైనది. మొదట మూడు వాలుగుమైళ్లు ముందుకుపోయిరి గాని, తరువాత రష్యనులు కొండలలోనుంచి బయలుదేరి వెనుకవైపునుండియు ప్రక్కలనుండియు విజృంభించి వారిని సర్వనాశన మొనరించిరి. ప్రాణములను దక్కించుకొని పారిపోయినజర్మనులు చాలా కొద్దిమంది. వేరొక గ్రామములో 600 మంది శత్రు సైనికులు మరణించిరి.

వరోనెజురంగం

వరోనెజుకు దక్షిణమున ఒకచోట వీధులలో భయంకరమగు యుద్ధము జరిగెను. కొంతమంది జర్మనులు ఖైదీలుగా చిక్కిరి. డాన్‌నది పడమటి తీరమున తాము గోల్పోయిన స్థలములను తిరిగి పట్టుకొనుటకు జర్మనులు సాగించినదాడులు ఒక్కటి తప్పకుండ అన్నియు నిష్ప్రయోజనమయ్యెను. ఇచ్చట క్రమముగా రష్యనులదే పైచేయి యగుచున్నది.

జర్మనీపై రష్యను విమానదాడులు

డాంజిగు కోనిస్‌బర్గ్ టిల్సిటులమీద మీద రష్యను విమానములు నిన్నరాత్రి బాంబులు వేసినవి. డాంజిగు మంటలతో నిండిపోయెను.

ఫ్రెంచి కోస్తాపై బ్రిటిష్ సేనల దాడి

డీవేవద్ద పట్టపగలు జరిగిన తీవ్రయుద్ధము

జర్మను విమానములు 82 పడగొట్టబడెను

100 చెడగొట్టబడెను

లండను, ఆగస్టు 19:—

నేడు బుధవారం ప్రాతఃకాలము 6 గంటలకు ఇంగ్లండునుండి బ్రిటిష్ సేనలు, కెనడాసేనలు, అమెరికనుసేనలు, స్వతంత్ర ఫ్రెంచిసేనలు కలిసి ఫ్రెంచి కోస్తామీదకు దండెత్తిపోయెను. ఫ్రెంచి కోస్తాలోని డివేవద్ద దిగి పోరాడెను.

తీవ్ర పోరాటం

సుమారు 9 గంటలకాలము ఆ సేనలు నావలనుండి అచట నిలుచుసేయుండెను. మధ్యాహ్నము 3 గం॥ నుండియు పెద్ద ప్రేలుడుధ్వనులు ఇంగ్లాండుకోస్తాకు కూడా విన్పించెను. ఇంగ్లాండుకోస్తామీద భవనములు కూడా గజగజలాడెను. సాయంకాలంవరకు తీవ్రయుద్ధముజరిగెను. బ్రిటిషు సేనలు తిరిగి ఇంగ్లాండుకు చీకటిపడగానే చేరెను.

జర్మనువిమానాలు బ్రిటిషువిమానాలతో తీవ్రంగా ఎదిరించి పోరాడెను. జర్మను విమానాలు 82 పడగొట్టబడెను, 100 చెడగొట్టబడెను. 25 బ్రిటిషువిమానాలు కన్పించుటలేదు. కాని, 21 మంది బ్రిటిషువైమానికులు క్షేమంగానే ఉన్నారని తెలిసినది.

డీవేవద్ద జర్మనులు ఎక్కువగా తమ సేనను చేర్చియున్నారు. అచట తమఫిరంగులను ఎక్కువగా అమర్చియున్నారు. 6 ఫిరంగిశ్రేణులు ధ్వంసంచేయబడెను. ఒక మందుసామగ్రి కోశీకూడా ధ్వంసంచేయబడెను. రేడియోశోధక యంత్రప్రతిష్ఠాపన కూడా ధ్వంసం చేయబడెను. ఉభయపక్షములకున్నూ చాలా యెక్కువ నష్టము కలిగినది. పోరాటం అతితీవ్రంగా జరిగెను. ఈ పోరాటమంతయును, యీ లఘుదండయాత్రయంతయును పట్టపగలు జరుపబడెను. ఇదివరలో యిటువంటి ఆ గంతుకదాడులు కొన్ని జరుపబడెను గాని, అవి రాత్రివేళలందు జరుపబడెను.

అబ్బీవెల్లీపై బాంబులు వేయబడెను

అమెరికావారి బ్రహ్మాండమైన ఆకాశదుర్గ బాంబువిమానములు అబ్బీవెల్లిమీద బాంబులను వేసెను.

ఫ్రెంచివారికి బ్రిటిషు రేడియోద్వారా హెచ్చరిక

ఫ్రెంచి ప్రజలను హెచ్చరించుచు బ్రిటిషు బ్రాడ్‌కాస్టుద్వారా ఉదయం 10-30 గంటలకు ఒక ప్రసంగంచేయబడెను. ఇప్పుడు సాగింపబడుచున్న ఆగంతుకదండయాత్రను పెద్ద దండయాత్రగా భావించవలదనియు, ఇప్పుడు వచ్చిన బ్రిటిషుసేనలను ఫ్రెంచివారు ఎదిరించవలదనియు, హెచ్చరిక చేయబడెను. ఆ రీతిగా ఎదిరించనియెడల, జర్మనులు ఫ్రెంచివారిని దండించెదరను భయముచేత ఫ్రెంచివారు ఎదిరించెదరేమో అను అభిప్రాయంతో ఆరీతిగా బ్రిటిషు రేడియోద్వారా ఫ్రెంచివారికి హెచ్చరిక చేయబడెను.

ఈ దండయాత్రకు ఏర్పాట్లు చేసిన ప్రముఖుడు

ఈలఘుదండయాత్రను సాగించుటకు గత 10 మాసముల నుండియు లూయీ మౌంటుబాటను ప్రభువు ప్లానులు లెక్కమదింపులు తయారుచేసెను. ఈతడు ఫ్రాన్సు రాజవంశమువాడు. ఏప్రెలు గత అక్టోబరు మాసంలో ఇంగ్లాండుకు పారిపోయివచ్చెను. చర్చిల్లుగారి కోరిక ననుసరించి యీ లఘు దండయాత్రలకు అతడు ప్లానులు హస్యంగా తయారు చేసెను. ఇతడు తమకు సలహాదారుగా పని చేయుచున్నాడనేసంగతి ఏప్రెలుమాసం వరకు నెల్లడిచేయలేదు. మూడునెలల క్రిందట యితడు అమెరికాకు, కెనడాకు వెళ్లి అచటి సైనికాధికారులతో సంప్రతించెను. ఇతడు చాలా పట్టుదల గలవాడు.

దాడి ప్రయోజనం

పెద్ద దండయాత్రను ప్రారంభించుటకు పూర్వం మిత్రమండలి సైనికుల కిది మంచి సాధకముగా నున్నది. టాంకులను ఫిరంగులను ఏ విధంగా జంపవలెనో సాధకం చేయగల్గిరి. జర్మనులకు భీతి పుట్టునట్లుగా చేయగల అగంతుకదాడి యిది.

బ్రిటిషు నష్టము

కొన్ని టాంకులు బ్రిటిషువారివి యీ దాడిలో నష్టమైనవి. 9వ బ్రిటిషు విమానాలు కాన్పించలేదు. కాని, 21 మంది బ్రిటిషు సైమానికులు క్షేమంగా వున్నట్లు తెలిసినది. మిగిలిన సైమానికులుకూడా రక్షింపబడినట్లు మున్ముందు తెలియగలదు.

గాయపడిన బ్రిటిషు సైనికులు నేటి సాయంకాలం ఇంగ్లాండు దక్షిణకోస్తాలోని ఒకరేవుకుచేరిరి. ఆస్పత్రికి చేర్చబడిరి.

విమానయుద్ధం

ఇటువంటి తీవ్రవిమానపోరాటం ఇనివరకెన్నడూ జరుగలేదు. ఇటువంటి పోరాటమునకు జర్మనులు సిద్ధమగుటకై రష్యను రంగంలోని తమ విమానములను రప్పించవలసివా రగుచున్నారు.

బ్రిటిషువిమానములు చాలా క్రిందుగా ఎగురుచు బాంబులను వేసినవి. అట్టి సందర్భంలో బ్రిటిషువిమానములు అంతమాత్రము నష్టమగుట ఒక గొప్ప విషయం కాదు. అమెరికను బాంబువిమానములైన ఆకాశదుర్గములు బాగా గురిచూచి బాంబులను వేయగల్గెను.

ఈ ఆగంతుక దాడిలో పాల్గొనిన సేనలో కెనడా పటాలములే యెక్కువగా యున్నవి. 4 దేశాలవారి సైనికులు చేరియున్నారు. అమెరికా, కెనడా, ఇంగ్లాండు, ఫ్రెంచిసైనికులు కలరు.

తిరుచినాపల్లి మధుర మధ్య రైలు పడుట

గ్రాండుట్రంకు ఎక్స్‌ప్రెసు నేటినుండి మామూలు మార్గంలో వెళ్లును

మదరాసు, ఆగస్టు 20:—

యస్. ఐ. రైల్వేలో తిరుచినాపల్లి మధుర లైనులో పుంగుడిస్టేషనువద్ద నొక గూడ్సుబండి ఇంజను మొన్నరాత్రి పూర్తిగా రైలుపట్టాలుతొలగి క్రిందపడెనని వార్త అందెను. అందువల్ల బండ్లురాకపోకలకు ఆటంకం కలిగెను. తిరుచినాపల్లికి ఆవలస్టేషనులకు ప్రయాణీకులకు టికెట్లు యివ్వడం లేదని అధికారులు తెలిపిరి.

కాట్పాడిబ్రాంచి లైనులో కాట్పాడికి రెండో స్టేషనగు రామాపురం వద్ద ఒక గూడ్సుబండి పెట్టె పట్టాలు తొలగెనని వార్త తెలిసెను. బొంబాయి మార్గంలో తిన్నగా నూరువద్ద రైలుపట్టాల అడ్డు రేకులు ఎత్తివేయబడుట కనుగొని వెంటనే మరమతు చేయబడెను.

తిరుచినాపల్లి కురోడుమధ్య బండిపడిన స్థలంలో వేరేవంపు రైలుమార్గం వేయబడినందున ఆటంకం లేకుండా బండ్లు పోవ వీలగుచున్నది.

అక్కడే పుగలూరు నొయ్యాల్ స్టేషనుల మధ్య ఆదివారంనాడు క్రిందపడిన నెం. 799 బండియొక్క రెండు మూడవ తరగతి పెట్టెలు లైనుమీదికి ఎత్తివేయబడెను. కాని ఇంజను చక్రాలు భూమిలో పాదుకొనిపోయినందున దానిని ఎత్తుటకు యింకా సాధ్యంకాలేదు.

గ్రాండు ట్రంకు ఎక్స్‌ప్రెసు

నేటినుండి గ్రాండు ట్రంకు ఎక్స్‌ప్రెసు యికమీదట ఎప్పటిమార్గమున అనగా బెజవాడ మీదుగా వెళ్లును.

నిన్న ఉదయం చెన్నపురికి రావలసిన బొంబాయి మెయిలు 16 గంటల ఆలస్యంగాను, కలకత్తా మెయిలు 8 గంటలు ఆలస్యంగాను వచ్చెను. కలకత్తా మెయిలు కల్లోలం జరిగిన ప్రదేశమందు యింకా రాత్రి పూట నడుచుటలేదు.

మదరాసు, ఆగస్టు 20:—

కలకత్తా మెయిలు యీదినం సాయంత్రం 5 గంటలపైగాయెను, బొంబాయి మెయిలు రాత్రి 9 గంటలకును వచ్చునని తెలుస్తున్నది.

కలకత్తా మెయిలు పూరీ ప్యాసింజరు బండ్లు ఎప్పటివలె సాయంత్రం మదరాసునుండి బయలుదేరి రాత్రికి బిత్రగుంటలో ఆగి తరువాత పనటిపూట వెళ్లును.

మదరాసు సెంట్రలునుండి బయలుదేరు యస్. ఐ. రైల్వేబండ్లు నీలగిరి, మలబారు, కొచ్చిను ఎక్స్‌ప్రెస్సులు ఎప్పటివలె నిర్ణీత కాలమునకు బయల్దేరి వెళ్లును.

యం. యస్. యం. రైల్వేలో ఎట్టి సంఘటనవార్తలు తిరిగి రాలేదు.

జర్మను ప్రకటన

10 బ్రిటిషు నావలు ముంచబడెను 7 చెడగొట్టబడెను

జర్మను వార్తాధికారవర్గ మిట్లు ప్రకటించెను:—

డీవేమీద బ్రిటిషువారు పెద్ద ఆకస్మిక దాడిని జరిపిరి. డీపేరేవుకు తూర్పుగాను, పడమరగాను దాడిసాగించిరి. ఈ పోరాటములో బ్రిటిషువారి టాంకులు నాలా నాశనం చేయబడెను. ఇదివరకింతపెద్దదాడిని వారు జరిపియుండలేదు. బ్రిటిషువారు మంచినీళ్ళతోను, విమానదళంతోను వచ్చిరి. జర్మనులు తీవ్రంగా ఎదిరించి పోరాడిరి.

జర్మను విమానములు రెండు బ్రిటిష్ సైనిక నావలను ఒక మోటారు టార్పెడో పడవను ముంచివేసెను. జర్మను ఫిరంగులు 3 బ్రిటిష్ డెస్ట్రాయరులను, 2 మోటారు టార్పెడో పడవలను, 2 రవాణా నావలను ముంచెను.

5 బ్రిటిషు క్రూయిజర్లున్ను లేదా పెద్ద డిస్ట్రాయరు నావలున్ను, 2 చిన్న డిస్ట్రాయరు నావలున్ను యెక్కువగా చెడగొట్టబడెను. జర్మను విమానాలు 82 బ్రిటిషు విమానములను పడగొట్టెను.

రెండు జర్మను జలాంతర్గాముల నాశనము

రియోడిజనైరో, ఆగస్టు 19:—

దక్షిణ అమెరికా రాజ్యమగు బ్రెజిలుకు సంబంధించిన నావలను జర్మను జలాంతర్గాములు ముంచెను. బ్రెజిలు కోస్తావద్ద రెండు జర్మను జలాంతర్గాములను బ్రెజిలు అమెరికా సంయుక్త రాష్ట్రముల విమానములు కలసి ముంచివేసినవి. ఈ విధముగా అమెరికా సంయుక్త రాష్ట్రములు బ్రెజిలుకు సహాయము చేయుచున్నది. నేటితో బ్రెజిలు కోస్తా వద్ద మొత్తము 8 జర్మను జలాంతర్గాములు మునిగినవి.

కవిరాజ యస్. కె. చక్రవర్తి
రిత్పుదెనీ నాలుగైదుమాసములు నిలిచిపోయిన బహిష్టును గం 6 లలో బాగుచేయును. పోస్టేజితో ఖరీదు రూ. 2. సంతానసోధనము.మందు శాస్త్రకముగా రూ. 3. తాత్కాలికముగా రూ. 2. జాబులు ఇంగ్లీషులో వ్రాయుడు.
KABIRAJ S. K. CHAKRAVERTY,
P. O. Sirajganj, Beat No. 6, BENGAL.

లకోటా ప్రశ్నలు
5 ప్రశ్నలు వ్రాసి కవరులోయుంచి సీళ్లు వేసి పంపిన దేవీమహిమచే ఫలితములను వ్రాసి మీ సీళ్లకవరు సహా పంపుటకు రు. 1-8-0.
శ్రీ సరస్వతీ జ్యోతిషాలయం,
టెంపుల్ స్ట్రీట్, కాకినాడ.

మీబిడ్డ ఆరోగ్యమునకు తల్లిపాలే అవసరము
పండిత నోరి రామశాస్త్రులవారి
క్షీరవర్ధని
తల్లిపాలను వృద్ధిచేయును
ఆయుర్వేద నిలయం, బెజవాడ.

జాగ్రత్త!
దగ్గు, శ్వాసలను నేడు అశ్రద్ధచేసిన లేపు అవి చాలా బాధపెట్టును. తరుచుగా అవి న్యుమోనియా, ప్లూరిసీ, ఉబ్బసము, క్షయ మొదలగు వ్యాధులకు సూచనలు. దగ్గు, శ్వాసలు రాకుండ ముందుగానే జాగ్రత్తగా నుండుడు. అవి వచ్చినపుడు అశ్రద్ధ చేయవద్దు. మంచిమందును తీసుకొనుడు.
కాసబిన్
దగ్గు, శ్వాసలకు శ్రేష్ఠమైన మందు.
శాస్త్రయుక్తముగా తయారుచేయబడినది.
BENGAL CHEMICAL
CALCUTTA - BOMBAY
మద్రాసు ఏజంట్లు:
యస్. దేశాయి గౌండర్ & కో,
17, పైలట్సుగార్డెన్, కీల్పాక్.

ధనబాదులో పోలీసుకాల్పులు

ప్రజలు రైల్వేస్టేషను, పోలీసుస్టేషను తగులబెట్ట బ్రయత్నించిరి

కతిహారు కాల్పులలో 4 గురిమరణం
20 మంది గాయపడిరి

బొంబాయి, కలకత్తాలలో స్థితిగతులు పాటునకు వచ్చుచున్నవి

ధనబాదు, ఆగస్టు 18:—

ఆదివారము మధ్యాహ్నము అల్లరిజన సమూహములు కాట్రాస్ రైల్వేస్టేషను, పోస్టాఫీసు, పోలీసుస్టేషను తగులబెట్ట బ్రయత్నింపగా, పోలీసులు తుపాకులు కాల్చవలసి వచ్చెను.

ప్రజలు పోలీసుదళముపై లాఠీలు, ఇటికరాళ్లు ప్రయోగించి సబ్‌డివిజనలు ఆఫీసరుకును, పోలీసు అడిషనల్ సూపరింటెండెంటుకును, ఒక సార్జెంటు మేజరుకును, ఒక కానిస్టేబిలు, ఒక చౌకీదారుకును గాయములు కలుగజేసిరి. కానిస్టేబిలుకును, చౌకీదారుకును బలమగు గాయములు తగిలెను. పోలీసులు 8 మందిని అరెస్టు చేసిరి. చీకటిపడిన తర్వాత స్థితిగతులు పాటునకు వచ్చెను.

పోస్టాఫీసులో ప్రజల దుండగములు

నిన్నమధ్యాహ్నము 1 గం॥కు అల్లరి జనసమూహము ధనబాదుబజారు పోస్టాఫీసులోనికి ప్రవేశించి కొన్ని కాగితములను నాశనము గావించిరి. పోస్టాఫీసుకుగూడ వారు నిప్పంటించ బ్రయత్నించిరి, కాని యింతలో పోలీసులువచ్చి ప్రజలను చెదరగొట్టిరి.

ఝరియా, కాట్రాసులలో కొన్ని టెలిఫోను తీగెలను గూడ ప్రజలు తెంపివేసిరి. అల్లరులమూలకము గా ధనబాదు, ఝరియా, కాట్రాసులయందలి దుకాణములలో చాల భాగము మూతపడియున్నవి. నిన్న మధ్యాహ్నము నుండియు కాపలాకై సైనికులు నియమింపడిరి.

పోలీసులకు బహుమానములు

ధనబాదు, ఆగస్టు 18:—

నిన్న జనసమూహము ఝరియా పోస్టాఫీసుకును, ఝరియాయందలి బజారుపోస్టాఫీసుకును, ఝరియాస్టేషనువద్ద నున్న ఒక గిడ్డంగికిని నిప్పంటించి, ఝరియాలో మిలిటరీవారు నియమింపబడిరి. ఇచ్చట పాఠశాలలన్నియు మూతపడియున్నవి.

ఆదివారము నాడు అల్లరి జరిగియుండిన కాట్రాసులో ఆగ్లెలకీ ఫోర్సు నియమింపబడినది. ఆదివారము నాడు అల్లరుల నడంచుటలో ప్రశస్తసేవచేసిన ఎస్. డి. ఓ గారి ఆర్డర్లీకిని, కాట్రాసునందలి పోలీసుదళమునకును అడిషనల్ డెప్యుటీ కమిషనరు బహుమానము లొసంగెను.

144 సెక్షను క్రింద ఉత్తరువు

ధనబాదు, ఝరియా, కాట్రాసులలో 144 సెక్షను క్రింద ఉత్తరువులు జారీయైనవి. అధికారులు కర్ఫ్యూ ఉత్తరువును గూడ అమలుచేసిరి. టెలిఫోను, తంతితీగెలు తెంపరాదనియు, తెంపువారిని కాల్చివంపవచ్చుననియు అధికారులాక ఉత్తరువు గావించియున్నారు.

కతిహారులో పోలీసు కాల్పులు

పూర్నియా (బీహారు), ఆగస్టు 18:—

ఆగస్టు 18 తేదీన కతిహారులో అల్లరి చేసిన జనసమూహముపై పోలీసులు కాల్పుట చేత 4 గురు మరణించిరి. దాదాపు 20 మంది గాయపడిరి. జనసమూహము కతిహారు సివిల్ కోర్టు భవనముపై కాంగ్రెస్ పతాక నెగురవేయ బ్రయత్నించిరని చెప్పబడుచున్నది. సాదర్ సబ్ - డివిజనల్ ఆఫీసరు పలదని వారించినను ప్రజలు వినక అల్లరిగా ప్రవర్తించిరి. జనసమూహములను చెదరగొట్టుటకు పోలీసులు తుపాకులు కాల్చవలసి వచ్చెను. గాయపడినవారిలో 15 మందిని మరునాడు సాదర్ ఆసుపత్రికి చేర్చిరి. వారిలో నొకడు తరువాత ఆసుపత్రియందు మరణించెను.

కలకత్తాలో స్థితిగతులు పాటునకు వచ్చినవి

కలకత్తా, ఆగస్టు 19:—

కలకత్తాలో అల్లరులుర్గి స్థితిగతులు పాటునకువచ్చినవి. నేటిరాత్రిటను అల్లరులు జరుగలేదు. దీనను, అల్లరులు జరిగిన ప్రాంతములలో పోలీసులును, మిలిటరీవారును అప్రమత్తులై కాపలా కాయుచున్నారు. చాల సెక్షనులలో త్రాంబులన్లు నడుచుటలేదు.

అరెస్టులు, సోదాలు

స్పెషల్ బ్రాంచి పోలీసు శాఖవారు నేడు 3 ఫిన్సు ఆఫ్ ఇండియా రూల్సుక్రింద 8 మందిని అరెస్టు చేసిరి. నగరమునందలి చాల గృహములను పోలీసులు సోదాచేసి కొన్ని కాగితములు పట్టుకొనిపోయిరి.

బొంబాయి

బొంబాయి, ఆగస్టు 19:—

బొంబాయిలో అల్లరులు 5 రోజుల క్రిందటనే తగ్గిపోయి యుండెను. ఆరవ రోజున నేడుగూడ అల్లరులెక్కడను జరుగలేదు.

కర్ఫ్యూ వుత్తరువు అమలులో నుండు కాలమును నేడు కొంత తగ్గించిరి. ఇప్పుడు కర్ఫ్యూ ఉత్తరువు రాత్రి 7-30 గం నుండి ఉదయం. 6 గం వరకు గాక రాత్రి 9-30 నుండి ఉదయము 6 గం వరకు అమలులో నుండును.

కొన్ని ప్రాంతములనుండి మిలిటరీవారిని తొలగించిరి. అల్లరులు ప్రారంభమైనది లగాయతు బొంబాయి మార్కెట్లలో వర్తకమేమియు జరుగుటలేదు.

అహమ్మదాబాదు

అహమ్మదాబాదు, ఆగస్టు 19:—

వడిగాములో పూర్తిగెంపు జరిగెను. పోలీసులు దానిని చెదరగొట్టిరి. అహమ్మదాబాదులో మరెట్టి సంఘటనలును జరుగలేదు.

మ. రా. లలో అరెస్టులు

వార్ధా, ఆగస్టు 19:—

నేడు హింగనఘాటు పట్టణములో నలుగురిని, వార్ధాలో ముగ్గురిని, ఆర్వీలో 16 గురిని అరెస్టుచేసిరి. ముందు జాగ్రత్తకు గాను ఊరేగింపులు, సభలు జరుగరాదనియు, 5 గురికంటె యెక్కువమంది ఒక్కచోట చేరరాదనియు అధికారులు ఉత్తరువు జారీ చేసియున్నారు.

సం॥ రా॥ ములు

స్పెషల్ పవర్సు ఆర్డినెన్సు రాష్ట్రములో అమలు

లక్నో, ఆగస్టు 19:—

"ఆరడ్డు ఫోర్సుసు స్పెషల్ పవర్సు ఆర్డినెన్సు" సం॥ రా॥ ము నందంతటను అమలులో నున్నదని ప్రకటన జరిగినది. ఆగవలసిన దని కాపలావారు గావించు ఉత్తరువు నతిక్రమించువారిని, సైనికుల రక్షణక్రింద నున్న ఆస్తిని చెడగొట్టువారిని మిలిటరీవారు తుపాకులుకాల్చి అవసరమగుచో చంపవచ్చునని ఈ ఉత్తరువు తెలుపుచున్నది. ఇట్టివేరస్థులను అరెస్టుచేయుటకుగూడ ఉత్తరువు అధికార మొసంగుచున్నది.

రైల్వేఆవరణలోనికి ప్రవేశింపరాదు

యథార్థమైన ప్రయాణీకులు, ప్రభుత్వోద్యోగులు, రైల్వేఉద్యోగులుతప్ప మరెవ్వరును మేజస్ట్రేటు లేక పోలీసు ఆఫీసరు అనుమతిలేనిది రైల్వేఆవరణలలోనికిగాని, రైల్వే భూమిలోనికిగాని ప్రవేశింపరాదని డిఫెన్సు ఆఫ్ ఇండియా రూల్సునందలి 9 రూలు క్రింద గవర్నరు ఉత్తరువు గావించియున్నాడు. ఈ ఉత్తరువును అతిక్రమించుచో మూడు సం॥ములు శిక్ష, జరిమానా లేక రెండు విధింపవచ్చును.

'ఎక్కువ శిక్షల ఆర్డినెన్సు' అమలు

కాన్పూరులో ఒకనికి 2 సం॥ శిక్ష 15 దెబ్బలు

కాన్పూరు, ఆగస్టు 19:—

ప్రభుత్వ ఆస్తికి నష్టము కలిగించెననియు, నిప్పంటించెననియు జయరామ్ అను నతనిపై నేరము మోపియుండిరి. ఈతనికి నేడు 2 సం॥ కఠినశిక్ష, 15 దెబ్బలు విధింపబడినవి. డిఫెన్సు ఆఫ్ ఇండియా రూల్సు, ఇండియన్ పీనల్ కోడ్సు, ఎక్సప్లోజివ్సు పీనల్‌టీసు ఆర్డినెన్సులు మూడింటి క్రింద సదరు శిక్షను సిటీ మేజస్ట్రేటు జయరాముకు విధించెను. ఆగస్టు 14 తేదీ సైనికుల వుపయోగార్థము కట్టిన బారకాసులకు నిప్పంటింప బ్రయత్నము జరిగెనని పాఠకులకు జ్ఞాపకముండును. ఈసందర్భమున జయరాముపై నేరము మోపబడియుండెను. యెక్కువ శిక్షల ఆర్డినెన్సు క్రింద కాన్పూరుజిల్లాలో విధింపబడిన మొదటి శిక్ష యిదియే. ఈ ఆర్డినెన్సునందలి కొన్ని సెక్షనులను ఆగస్టు 11 తేదిన కాన్పూరుకు వర్తింపజేసియుండిరి.

సత్యాగ్రహం చేసినందుకు హైదరాబాదులో 12 గురి అరెస్టు

హైదరాబాదు, ఆగస్టు 19:—

డా॥ ఎస్. జి. మేలోకాడే శ్రీ బిద్రి భండ్‌చౌదరీ, శ్రీ రఘునాథ్ కుల్కర్ణి గార్లు హైదరాబాదు రక్షణ నిబంధనల క్రింద అరెస్టుచేయబడిరి. ఆగస్టు 9 తేది నుండి యిప్పటికి హైదరాబాదులో సత్యాగ్రహం చేసినందుకు 12 మంది అల్లరి ఆర్భాటాలు చేసినందుకు 56 మంది అరెస్టు చేయబడిరి.

మహాత్ముని మాజీ కార్యదర్శి అరెస్టు

రాజకోట, ఆగస్టు 19:—

మహాత్మా గాంధీ మాజీ కార్యదర్శియు, యిటీవలి కతియవారు పరిజనసేవా సంఘ కార్యదర్శి అయియున్న శ్రీ చగన్‌లాలు జోషిగారు ఆలిండియా కుమారుడు శ్రీ ధిరాజ్‌లాలుగారు నిన్నరాత్రి అరెస్టు చేయబడిరి.

ఆర్వీలో కర్ఫ్యూ

వార్ధా, ఆగస్టు 19:—

వార్ధా జిల్లా ఆర్వి పట్టణంలో సి. ఆర్. పి. సి. సెక్షను 144 క్రింద కొందరు అరెస్టు చేయబడిరి. నిన్నటినుంచి ఆ పట్టణంలో కర్ఫ్యూ ఉత్తరవు అమలుపరుపబడెను.

లాహోరుజిల్లా కాంగ్రెసు కార్యదర్శి అరెస్టు

లాహోరు, ఆగస్టు 19:—

లాహోరుజిల్లా కాంగ్రెసు కార్యాలయ కార్యదర్శి శ్రీ సర్దారిలాలు భాటియాగారిదినం దేశరక్షణ నిబంధనలు 129 నిబంధన క్రింద అరెస్టు చేయబడిరి.

బొంబాయి బారిస్టరు అరెస్టు

బొంబాయి, ఆగస్టు 19:—

శ్రీ హెచ్. ఆర్. బార్డివాలాగారు, బారిస్టరు దేశరక్షణ నిబంధనలక్రింద అరెస్టు చేయబడిరి.

కల్లంగళ్ల పికెటింగు

సరిహద్దు రాష్ట్రంలో జరుపబడుచుండుట

పెషావరు, ఆగస్టు 17:—

ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్‌గారి ఉత్తరువు ననుసరించి గత శుక్రవారం ప్రారంభమైన కల్లంగళ్ల పికెటింగు యీవాళ సాయంత్రాకు వ్యాపించెను. రెడ్ షర్టులు అత్యంత దౌర్జన్యరాహిత్యముగా యీ పికెటింగును సాగిస్తున్నారు.

ఆగస్టు 16 వ తేదీ రాత్రి పెషావరులో సుమారు 2000 మంది హాజరైన ఒక బహిరంగసభ జరిగెను. సరిహద్దురాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు ఖాన్ ఆలిసర్ ఖాన్ మాజీ పార్లమెంటరీ కార్యదర్శి ఖాన్ అమీద్ మహ్మద్ ఖాన్ గార్లు రాష్ట్రం యొక్క యితర కాంగ్రెసు నాయకులు ఉపన్యసించిరి.

శ్రీ దేవదాసు గాంధిగారికి రిమాండు

న్యూఢిల్లీ, ఆగస్టు 17:—

శ్రీ దేవదాసు గాంధిగారిని అరెస్టుచేయగానే పోలీసులు వారిని అడిషనల్ జిల్లా మేజస్ట్రేటు ఎదుట హాజరుపరచిరి. ఆయన దేవదాసు గాంధిగారిని ఆగస్టు 24 వ తేదీ వరకు రిమాండులో నుంచిరి. (అ. ప్రె.)

హిందీ దినపత్రిక సంపాదకుని అరెస్టు

న్యూఢిల్లీ, ఆగస్టు 10:—

హిందూస్థాన్ అను హిందీ దినపత్రిక సంపాదకుడు శ్రీ ముకుందదేవోరి వర్మ్మగారు ఆ పత్రిక ప్రచురణకర్త ముద్రాపకుడు శ్రీ దేవీప్రసాదు శర్మగారు యీదినం అరెస్టుచేయబడిరి.

పెరంబూరు రైల్వేవనివారిసభ

నిషేధపు టుత్తరువు రద్దు

మదరాసు, ఆగస్టు 19:—

17 వ తేదీన జరుగవలసిన ఎం. ఎస్. ఎం. రైల్వేఉద్యోగుల సంఘసభపై జారీచేయబడిన నిషేధపు టుత్తర్వు నిన్నసాయింత్రం పైదాపేట సబ్‌డివిజనల్ మేజస్ట్రేటు ఉపసంహరించుకొనుచుఉత్తర్వుల జారీచేసెను.

సదరు ఉత్తర్వునకు అనుమతి తెలుపుటకు పెరంబూరు రైల్వే వర్క్‌షాపు ఉద్యోగులు నిన్నమధ్యాహ్నం వర్క్‌షాపులో కూర్చొని సమ్మెసాగించిరి. పై అధికార్లు వారిని పని ప్రారంభించవలసినదిగను, యూనియనుకు సంబంధించిన వ్యవహారముల గూర్చి చర్చించుకొనుటకు నిషేధపు టుత్తర్వు లేదనియు చెప్పినటుల తెలియుచున్నది. తిరుపరి సభజరుగగ, ఉపాధ్యక్షుడు కార్యదర్శి ఢిల్లీలో జరిగిన సభావిశేషములు చెప్పిరి.

విద్యుచ్ఛక్తి నిబంధనలు

ఆగస్టు 19:—

ప్రభుత్వప్రకటన:—డీజిల్ ఇంజన్లు పవర్ సప్లయిఅయ్యే ఫర్మ్‌లు స్టేషనులలో పనివేళలు జిల్లామేజస్ట్రేటులతోటి తగ్గించవలసియుండుననియు, వీధిదీపముల వాట్టేడి లేక దీపాలసంఖ్య తగ్గించవలెను. రాత్రి 10 గం॥లకు వీధిదీపాలు మామూలుగా ఆర్పవలెను. కొన్నిదీపాలు రాత్రి 12 గంటలకు ఆర్పవచ్చును. శుక్లపక్షంలో నెలనెల రాత్రిళ్లలో రాత్రి దీపాలు వెలించనక్కరలేదు. ఇంజన్లకు క్రొత్తగా దీపాలుపెట్టుకోవడానికి మామూలుగ అభ్యంతర ముండవలెను. సినిమాలకు 10% సప్లయి తగ్గించదగును. అప్రధానపరిశ్రమలకు పరిశ్రమదైరక్టరుసలహాతో సప్లయి సాధ్యమైనంతవరకు తగ్గించవలెను.

ఆంధ్రవాణిజ్యసంఘం నిరసన

మదరాసు, ఆగస్టు 19:—

ఆంధ్ర వాణిజ్యసంఘంవారు 17 వ తేదీ సమావేశమై గాంధీజీని ఇతరదేశ నాయకులను అరెస్టు చెయ్యటంవల్ల వర్తక వాణిజ్యపరిశ్రమాభ్యుదయమునకు నిరోధ మేర్పడి విరక్తభావము ప్రబలినదనియు, భారత ప్రభుత్వ నిజపరిస్థితుల కంట్లజూచి రాజకీయచతురతను ప్రదర్శించి ప్రతిష్టంభనను పరిష్కరించేందుకు గాంధీతో రాయబారాలు సాగించాలని తీర్మానించారు.

ఈజిప్టుకు అమెరికన్ సేన

టొబ్రూక్‌పై అమెరికను విమానదాడి

జర్మనుసైన్యముయొక్క బలహీనస్థితి

కెయిరో, ఆగస్టు 19:—

ఈజిప్టుకు గొప్ప అమెరికనుసేన వచ్చినట్లు ఈజిప్టుపత్రికలు ప్రకటించెను.

జర్మను నష్టము

మధ్యప్రాచ్య సర్వసేనాని పదవినుండి విరమించుచున్న ఆకిన్లెకు గారి వీడ్కోలు సందేశములో, 10 వేల మంది జర్మను సైనికులు ఈజిప్టులో ఖైదీలుగా నున్నట్లుకలదు. దీనినిబట్టి జర్మనుసైన్యమున కెంత విపరీతమగు నష్టము కలిగినదో ఊహించవచ్చును. ఈ సందేశములో సైనికుల నుద్దేశించి ఆకిన్లెక్ గారిట్లు చెప్పిరి:—

"కడచిన రెండువారములలో శత్రువుగోగమనమును మీరు నిలువరించితిరి. నా ఉత్తరువులను శిరసావహించి నిర్వర్తించినందుకు మీకు వందనములు."

చర్చిలుగారి రాక

బ్రిటిషుప్రధాని చర్చిలుగారు ఈజిప్టుకు వచ్చినప్పుడు అలామీన్ రుణెయిసాట్ రంగములను పరిశీలించిరి. ఈజిప్టు రాజును ఈజిప్టు ప్రధానిని దక్షిణాఫ్రికా ప్రధానిని ఇండియా సర్వసేనానియగు వేవల్ గారిని కలసికొని ముఖ్యమగు విషయములను చర్చించిరి. బ్రిటిషు మంత్రివర్గప్రతినిధి యగు కేసీ గారును బ్రిటిషు రాయబారియగు లాంప్సను గారును సైనికాధికారులును గూడ చర్చలలో పాల్గొనిరి.

ఈజిప్టులో భూమిమీద యుద్ధమింకను చాలా మందముగానున్నది. గస్తీ సైనికదళములు మాత్రము తలపడెను.

టొబ్రూక్‌పై విమానదాడి

టొబ్రూక్‌పై ఆగస్టు 14 వ తేది పట్టపగలు అమెరికను విమానములు భీకరమగు దాడిగావించెను. ఒక శత్రునావకు సూటిదెబ్బ తగిలినది. హార్బరు కట్టడము ఒకటి నుండిపోయెను. విమానాశ్రయములలో పనిచేయుటకు వలయు సిబ్బంది అమెరికా సంయుక్తరాష్ట్రములనుండి వచ్చినది. కనుక అమెరికను విమానముల విజృంభణము ఇకముందు ఎక్కువగును.

జాతీయప్రభుత్వం

(1-వ పేజి తరువాయి)

గించుటకు జిన్నాగారు గట్టి ప్రయత్నమును చెయ్యవలెనని సి. ఆర్. గారు ఆరియంటు ప్రెసుద్వారా చేసిన విజ్ఞప్తిని గురించిన్ని కార్యసంఘమువారు చాలా శ్రద్ధగా ఆలోచించారు. కాంగ్రెసుకున్ను ముస్లిములీగుకున్ను సమాధానము కుదురవలెనని ముస్లిలీగు సభ్యులలో చాలామంది కోరుతున్నారన్న విషయము కార్యసంఘమువారికి తెలిసేవుంది. దేశమందంతటా మిక్కిలి ప్రబలమైన అల్లరులు జరుగుతూవున్నప్పుడు కూడా కార్యసంఘమువారు పుదాసీనులుగా వుండజాలరు. కాంగ్రెసుకున్ను ముస్లిములీగుకున్ను సమాధానమును కుదుర్చుటకు శక్తివంచన లేకుండా పనిచేయుటకిష్టము కూడా సిద్ధంగా నేవున్నానని సి. ఆర్. గారు స్పష్టముగా ప్రకటిస్తూనే వున్నారు. గనక సి. ఆర్. గారి ప్రయత్నము కొనసాగుటకు తగినట్టి ఆచరణసాధ్యములైన నిర్ణయముల నిప్పుడు కార్యసంఘమువారు ముఖ్యముగా చేయవలెను" అని సభ్యులలో చాలామంది అభిప్రాయపడుతున్నారు.

అతివాదుల వైఖరి

"పాకిస్థానుకు వెంటనే అంగీకరించవలెనని బ్రిటనుదొరతనమువారిని కోరవలెను. వారంగీకరించనియెడల పాకిస్థాను యేర్పడుటకు ముస్లింలీగువారు యితర సాధనముల నవలంబించవలెను" అని సభ్యులలో అతివాదులు చెబుతున్నారు.

జాతీయప్రభుత్వం

ముస్లింలీగువారున్ను కాంగ్రెసువారున్ను కలసి జాతీయప్రభుత్వము నేర్పరచవలెను. ప్రభుత్వాధికారమును జాతీయప్రభుత్వమునకు వశపరచవలెనని ముస్లిం లీగువారు బ్రిటను దొరతనమువారిని కోరవలెను, అని కొందరు సూచించారు. ఈ సూచనతో ముస్లిం లీగువారు రమనురిస్తారని తెలిసింది.

ఇండియాలో జాతీయప్రభుత్వమేర్పడుటకు ముస్లింలీగువారు రభ్యంతరమును కలిగించరని కార్యసంఘంవారు ప్రకటిస్తారనికూడా తెలిసింది.

ప్రధానకార్యదర్శి ప్రకటన

ప్రధాన కార్యదర్శి నవాబు జాదా లీకతు అలిఖానుగారు నేడిలాను ఒకప్రకటన చేశారు.

"చిత్తు తీర్మానమును గురించి నిన్న సాయంకాలము పత్రికలలో ప్రకటించబడిన విషయములు సరియైనవికావు. ఉపసంఘము వారింకా చిత్తు తీర్మానమును పూర్తిగా వ్రాయలేదు గనుక నిన్న దీనిని గురించి కార్యసంఘస్థలాలో చర్చ జరుగలేదు."

చైనా యుద్ధము

వెంచో చైనీయులవశమగుట

చుంకింగు, ఆగస్టు 19:—

వెంచోను తాము తిరిగి పట్టుకొన్నట్లును చెకియాంగు రాష్ట్రంలో ఉయిచాంగును కోల్పోయినట్లును చైనీయ ప్రకటనలో కలదు.

బాంబే మ్యూచుయల్ లైఫ్ అస్యూరెన్సు సొసయిటీ లిమిటెడ్, బొంబాయి.

1941 డిశంబరు 31 వ తేదీతో అంతమగు సంవత్సరమున బాంబే మ్యూచుయల్ వ్యాపారము అన్నివిధముల అభివృద్ధి గన్పరచుచున్నది. ఈ సంవత్సరము పరికి రు. 2,05,86,500 లకు 10,697 ప్రపోజలులు వచ్చినవి. రు. 1,70,68,500 లకు 9,796 పట్టాలు జారీ చేయబడినవి. ప్రీమియము ఆదాయము మొత్తము రు. 62,85,409 లు, సంవత్సరాంతమున లైఫ్ ఫండు రు 2,50,30,801 లు ఉండినది. మరణమువలన రు 8,73,329 లకును, మెచూరిటీ వలన రు 3,35,156 లకును, శాశ్వత అంగవైకల్యముచే రు 4,165 లకును క్లెయిములు కలిగినవి. ఆయవ్యయపట్టికలో చెల్లింపవలసియున్నట్లు చూపబడిన క్లెయిముల మొత్తములో రు 3,40,330 లు దరిమిలా చెల్లించబడినట్లు తెలుపబడినది. ప్రస్తావన సొలున సొసయిటీ పెట్టుబడులకు రు 41,95,926 లు చేర్పబడినది. గవర్నమెంటు సెక్యూరిటీలు మొదలగునవి మార్కెటువిలువకే తీసికొనగా సంవత్సరాంతమునకు సొసయిటీకి గల పెట్టుబడుల మొత్తము రు 2,51,88,094 లు. దేశీయ భీమాసంస్థలలో బాంబే మ్యూచుయల్ అతి ప్రాచీనమయినది, ప్రజామోదమును బడసినది. 1941వ సంవత్సరపు వ్యాపారఫలితములుకూడ ఇందుకు నిదర్శనముగా నున్నవి.

ఉచితము

మాసిపోనటువంటి మా అమెరికన్ న్యూగోల్డు, దానితో చేయబడిన ఆభరణముల ఏజన్సీకి నేడే వ్రాసుకొని నెలకు రూ 125/-లను సంపాదించుకొనుడు. అది గీటురాతిపై సవరపు బంగారమువలె గీటుపడును. అసలు బంగారముతో కలియును. అతిసూక్ష్మబుద్ధిగల నగలవర్తకుడుగూడ అసలు బంగారమునకు దీనికి భేదములను కనిపెట్టజాలడు. రెండు జతల చెవిపోసులు, రెండు జతల గాజులు, రెండు క్రొత్తమోస్తరు ఉంగరములు, 6 తులముల అమెరికన్ న్యూగోల్డు, శాంపిలుగా పంపబడును. క్యాటలాగు, ఏజన్సీమరతులు ఉచితము. J (2.103)

THE NEW GOLD SUPPLY CO.
Halka No. 47, (A. Pt. M.) Lahore.

గర్భ బహిష్టు

నివారణకు, దంపతి-కలు, పని లేకుండా, నిశ్చయముగా పనిచేయును. శాశ్వతముగా అపుటకు రు. 4-4-0. తెలొక్కిరకమగా 6 మాసములకు రు. 1-4-0. ప్రసవము, సులభమయిన ప్రసవము. 24 గంటలలో పూర్తిప్రసవము. వెల రు. 2-5-0. బాంబ్రష్టుకాదు తిరిగి ఇవ్వబడును. రిజిస్టర్డు మార్కు కరపత్రమును చూడుడు. జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

KAVIRAJ M. KAVYATIRTHA (Jalpaiguri)
Branch: 70, CORNWALLIS ST., Calcutta.

ఆరోగ్యమే మహాభాగ్యము! బ్లడ్ - విటా

ఎల్లరకు అమోఘమైన టానిక్
అన్ని ఋతువులలోను దాపరి సేవించవచ్చును.
గవర్నమెంటు లేబొరేటరీలలో శాస్త్రీయ పరిశీలింపబడినది.

అధ్యక్షుడు మధుర్‌బాబుగారి
మెడికల్ రీసెర్చి లేబొరేటరీ
8-23, సెంట్రల్ అవెన్యూ, కలకత్తా.
వెలలు:— 8 బా॥ బుడ్డి రు. 1/8
16 బా॥ బుడ్డి రు. 2/12

THE BOMBAY MUTUAL LIFE ASSURANCE SOCIETY Ltd

బాంబే మ్యూచుయల్ లైఫ్ అస్యూరెన్సు సొసైటీ, లిమిటెడ్.

(స్థాపితము 1871.)
భారతదేశమున అనాదిగానున్న గొప్ప మ్యూచుయల్ లైఫ్ ఆఫీసు.
గత 70 సం॥ నుండి భారతదేశమునకు సేవచేయుచున్నది

హెడ్ ఆఫీసు:
బాంబే మ్యూచుయల్ బిల్డింగు, ఫోర్టు, బొంబాయి.
సరసమైన షరతులకు ఏజంట్లు కావలెను.
ఈదిగువ అడ్రసుకు దరఖాస్తులను పంపుడు:
యస్. వి. రామస్వామి అండ్ బ్రదర్సు,
మదరాసు రాజధాని, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములకు చీఫ్ ఏజంట్లు:
సేలం.

ఆకసము ఆక్రమించి గెల్వొందుడు!

గవర్నరు యుద్ధనిధికి

చందా నొసంగి
విమానములను అధికముగా చేర్పించుడు!

అపాయము



ఎ.ఆర్.పి. లో మనకు అవశ్యమైన వస్తువులతో చేతి ఫ్లాష్‌లైటు ఒకటిని ఆధారముగ నుంచుకొనవలయునను విషయమునకు తెలిసినదేను. అది చీకటిలో మరిగియుండు ఆపదలకు మంచిరక్షణ. అది చాలా ఆపదలనుంచి రక్షించును.

ఒక క్షేమమైన ఆలోచన. ఇప్పుడే ప్రారంభింపుము. తక్షణమే ఒక ఎవరెడి బల్బును అమర్చుకొనుడి.

ఎల్లప్పుడును అవసరమునకుగాను ఒక జత ఎవరెడి చేతి బాటరీలను తయారుగా నుంచుకొనుడు.

Buy DEFENCE SAVINGS CERTIFICATES

EVEREADY
TRADE-MARK
FLASHLIGHTS, BATTERIES & BULBS

అవిచ్ఛిన్నకాలము పని నిచ్చును

ఇచ్చటి వాస్తవ్యులు దరఖాస్తుచేయ నవసరములేదు!

జపానువారు స్వాధీనం చేసికొనిన చైనాలోని వ్యాపార ప్రపంచంలో చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండ చైనా వారిని జపానువారు ఉద్యోగముల నుంచి తొలగించారు. ఇప్పుడు చైనాలో చీనా పారిశ్రామికదారులు లేరు, చైనా పాపలూ లేవు ఉద్యోగాల్లో చైనావారు లేరు; సుమా స్తాలు లేరు; పైపుచేయువారు లేరు. తుట్టతుదకు బజార్ల పెంబడి తిరిగి అమ్ముకొని జీవించే చైనావారు గూడ లేరు. ఇవన్నియు జపానువారి స్వాధీనమై యున్నవి. ఇవి వారి యుద్ధ ప్రతిఫలములు. జపానువారు వచ్చినప్పుడు ఇదే జరుగుతుంది.

ఇది ఇండియాలో జరుగువరకు నీవు చూస్తూ ఊరుకొనవద్దు. మన రక్షణశక్తిని బలపరచుకొని మన దేశపు నిశ్చయమగువరకు ప్రతి వ్యక్తి యొక్క (స్త్రీగాని, పురుషుడుగాని) సహాయ్యము కావలసియున్నది.

జపానువారి నెదుర్కొనుటకై దేశీయ యుద్ధరంగమును తయారు చేయుడు.

మహాఖండార్థకలేహ్యం 6

ఆజీర్ణము పైత్యము వాంతులు మొ॥ నాటిని హరించి జీర్ణశక్తినికలిగించును. 15తు॥డబ్బి రు 1 వి. పి. రు 0-7-0 పి. శి. ఏ. అందు కంపెనీ, ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా

ఉచితము

రేడియం బంగారముతో తయారు చేయబడిన ఆభరణములను అమ్ముటకు ఏజంట్లు కావలెను. ఒకజత చెవిపోగులు, ఒకజత గాజులు, రెండు ఉంగరములు, 6 తులముల బంగారము ఉచితముగా పంపబడును. ఉచితముగా పంపబడు యేజన్సీ మరతులకు వ్రాసుకొనుడు. d (2-94)

ALLIED TRADERS
P. B. 261, LAHORE.

బహిష్టు, గర్భము ఏ కారణముచే నైనను 4, 5, మాసములుగా నిలిచిపోయినను "రుతు ప్రవర్తిని", గర్భనిరోధకపు టిలక్షర్టు, నివారించును. వెల రు. 2/- పోస్టేజి 0-8-0.

సంతాన నిరోధము "పర్యాప్తి" గర్భనిరోధకపు టిలక్షర్టు మొదటు గర్భము రాకుండును. ఆరోగ్యమును, చెరగని నక్రము ప్రాపకమును కలిగించును. శాస్త్రరీతిగా నుండుటకు రు. 3/- తొలి కలిగి రు. 1-8-0. పోస్టేజి వేరు. ఇంగ్లీషులో వ్రాయుము.

KAVIRAJ R. CHAKRAVARTHY,
24, Debendra Ghosh Road(A,P,M.)Calcutta
Phone South 308.

ముఖ్యప్రకటన

తిరిగి తెలియపరచువరకు దిగువ స్టేషనులలో రాకపోకలకు అన్నివిధములైన ట్రాఫిక్ నిలిపివేయబడినదని యిందుమూలమున తెలియపరచడమైనది.

చీరాల	సింగం జాగర్లమూడి	రేపల్లె
నిడుబ్రోలు	దుగ్గిరాల	అత్తిలి
తెనాలి	ఉప్పలూరు	పాలకొల్లు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

ఆంధ్రదేశంలో అరెస్టులు

కొవ్వూరులో లాటీచార్జి

పెక్కుచోట్ల విద్యార్థులసమ్మెలు

(మా విలేఖరులద్వారా)

శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య అరెస్టు

ఆగస్టు 18:—శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు బొంబాయిలోజరిగిన కాంగ్రెసు కమిటీ మీటింగునకుపోయి నెల్లూరు వస్తుండగా నెల్లూరు పరిసరమున 17 తేదీ రాత్రి అరెస్టుచేయబడిరి. వారియింటిని సోదాచేసిరి. ఏమియు దొరకలేదు.

జగ్గన్నశాస్త్రి:సుబ్బరాజు అరెస్టు

తాడేపల్లిగూడెం, ఆగస్టు 18:— నిన్న ముదిగంటి జగ్గన్నశాస్త్రి, ఇందుకూరి సుబ్బరాజుగార్లను అరెస్టుచేశారు.

చింతలపూడి తాలూకాకాంగ్రెసు సంఘాధ్యక్షుడు గద్దె కృష్ణమూర్తిగారిని అరెస్టు చేసినారు.

చిత్తూరుజిల్లాబోర్డు మెంబరు అరెస్టు

తిరుపతి, ఆగస్టు 18:— శ్రీ కందేరి మునిసామినాయుడు (చిత్తూరు జిల్లాబోర్డు మెంబరు)గారిని యిదివరలో వ్రాసినట్లుగాక నేటిదినం అరెస్టుచేసి చంద్రగిరి జాయింటు మేజస్ట్రేటు యెదుట హాజరుపరుచుటకు, పోలీసువారు పిలుచుకొనిపోయిరి.

డిఫెన్సు చట్టంకింద అరెస్టులు

నిడుబ్రోలు, ఆగస్టు 18:— తెనాలి సబ్ డివిజనల్ ఆఫీసరుగారు నిన్న పొన్నపల్లి లక్ష్మీనారాయణవరప్రసాదులుగారిని ఇండియా డిఫెన్సుఆక్టు క్రింద అరెస్టుచేసిరి. మరి ముగ్గురు రేపల్లె పల్లెకోనమంచి అరెస్టుచేసి తీసుకు వచ్చిరి. నలుగురిని తెనాలి పంపినట్లు తెలిసినది.

చల్లపల్లిలో అరెస్టు

బందరు, ఆగస్టు 17:— చల్లపల్లిలో శ్రీ కొమ్మారెడ్డి గోపాలకృష్ణయ్యగారిని ఈ రోజున డిఫెన్సుచట్టం క్రింద అరెస్టుచేసి అవనిగడ్డ సబుజైలులో రిమాండుచేసిరి.

నగిరిలో అరెస్టులు

ఆగస్టు 18:— నగిరి తపాలా ఆఫీసు, తంతితీగెలు, నగిరి సమీపమున నుండు, రైలు తంతితీగెలు తెగగొట్టబడినవి. నిన్న నగిరిలో శ్రీ కే. కుమారస్వామిశెట్టిని శ్రీ ఎం. సుబ్రహ్మణ్యరాజును నగిరి పోలీసువారు అరెస్టుచేసిరి. శ్రీ కే. జయరాములునాయుడు, శ్రీ యం. కోదండపాణిరాజు శ్రీ కే. కుప్పస్వామిమొదలి శ్రీ శి. కణ్ణప్పశెట్టి (15 సంవత్సరముల బాలుడు) వీరలను పోలీసువారు నగిరిలో అరెస్టుచేసి నేటిదినం చంద్రగిరికి పిలుచుకొనిపోయిరి.

హైదరాబాదులో అరెస్టులు

హైదరాబాదు (డక్కన్) ఆగస్టు 18:— ఔరంగబాదులో హైదరాబాదు ఫిడెన్సరూల్సుక్రింద ఈక్రిందివారలు అరెస్టు చేయబడిరి.

మాణిక్‌చంద్ సహాదే, బాలూసాకర్, అచ్యుతరావు దేశపాండె, మౌతీలాల్ మంత్రి, మాధవరావుబక్షీ,

పైఠనీలో:— నాగోరావుపాఠక్, సులార్ చంద్ నాగోరి.

మెట్టుపల్లి:— శ్రీనివాసరావు హవల్దారు

మహబూబు నగరం:— బాబాసాహెబ్ పరంజపే, ఆర్. డి. దేశపాండ్యా, బి. ఎస్. గోరె, వి. బి. పత్కే, రామేశ్వరసింగ్, శ్రీ కిషన్‌గారలను అరెస్టు చేయబడిరి. కాంగ్రెసుకు జై, మహాత్మగాంధికి జై, అని అరచినందుకు యిద్దరు విద్యార్థులను పోలీసులు అరెస్టుచేసిరి.

నిజాం ప్రభుత్వమువారుకూడ సంస్థానములో అఖిలభారత కాంగ్రెసుసంఘము మున్నగువాటిని అక్రమ సంఘములుగా ప్రకటించిరి.

స్వామి రామానంద తీర్థగారి అరెస్టు

స్వామి రామానంద తీర్థగారు బొంబాయిలో జరిగిన అఖిలభారత సంస్థాన ప్రజా సంఘప్రతినిధులసమావేశమునకు వచ్చియుండిరి. నిన్న సాయంత్రం 4 గంటలకు బొంబాయికైలు దగ్గరనే హైదరాబాదు స్టేషనులో అరెస్టు చేయబడి కమిషనరు ఆజ్ఞమీద తీసుకొనిపోబడిరి.

చిత్తూరు విద్యార్థుల విడుదల

చిత్తూరు, ఆగస్టు 18:— నాయకుల నిర్బంధమునుగూర్చి అసమ్మతి తెలుపుటకై స్కూళ్లకు వెళ్లక సభలు జరిపిన విద్యార్థులు క్రిమినల్ లా అమెండుమెంటు ఆక్టు 17-1 వ నిబంధన ప్రకారము అరెస్టుచేయబడి చిత్తూరుడిప్యూటీమాజిస్ట్రేటుగారిచే శిక్షింపబడి చిత్తూరు సబ్‌జైలులో నుంచబడియుండిన విద్యార్థులు తెనతరల తరపున మొన్నటి శనివారమునాడు వకీలు డి. శ్రీనివాస అయ్యంగారు జిల్లా సెషన్సుజడ్జి న్యాయాధిపతిగారు కోర్టులో అపీలు దాఖలు చేసిరి.

సెషన్సుజడ్జి న్యాయాధిపతిగారు ఐ. సి. ఎస్, నిన్నటిదినము ముద్దాయిలతరపున శ్రీనివాస అయ్యంగారి వాదనను, క్రౌన్ పక్షమున పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ వెంకటరమణ అయ్యంగారి వాదనలనున్ను విని వారి సొంతజామీనులమీద విద్యార్థులను వదలి యీ దినము వారిని కోర్టులో హాజరగునట్లు ఉత్తరవుచేసి పై చట్టముక్రింద సేరస్థులు కారని చెబుతూ పరత్తులున్ను లేకనే వారిసెల్లచేసి వదలివేసిరి.

మరియు హైదరాబాదులో పాల్గొనినవారిలో నొకరగు శ్రీ నరసింహాచార్యులు అను యువకుడు నిన్నటిదినము అరెస్టుకాబడెను. ఇతనిని డిస్ట్రిక్టు మేజస్ట్రేటుగారు విచారించుచున్నారు.

శ్రీ టి. వి. రాఘవరావుగారికి శిక్ష

బందరు, ఆగస్టు 17:— లోగడ ఇండియా డిఫెన్సు చట్టముక్రింద అరెస్టుచేయబడిన శ్రీ తంగిరాల వీరరాఘవరావుగారిని ఈ రోజున డిఫెన్సు చట్టముక్రింద బందరుసబుడివిజనల్ మేజస్ట్రేటుగారు విచారించిరి. ది 11, 12 వ ఆగస్టు తేదీలను రాబర్టుసన్ పేటలో యిచ్చిన ఉపన్యాసములు డిఫెన్సు చట్టము 38 (5) సెక్షన్ వగైరాలక్రింద నేరము చేసెనని కోర్టువారు నిరూపించుచూ, రెండు కేసులకు కేసుకు 2 సం॥ముల కఠినశిక్ష విధించి రెండు శిక్షలు ఒకేపర్యాయము జరుగునటులను అవగా మొత్తముమీద 2 సం॥ములు కఠిన శిక్షయూ 500 లు జరిమానా విధించి "బి" తరగతికి కోర్టువారు సిఫార్సుచేసిరి.

కొవ్వూరులో లాటీచార్జి

కొవ్వూరు, ఆగస్టు 18:— కొవ్వూరు పట్టణకాంగ్రెసు సంఘ అధ్యక్షుడును, గ్రామపంచాయతీ సంఘ అధ్యక్షుడును అగు శ్రీ బొడ్డపల్లి లక్ష్మీనారాయణనరసింహముగారిని కొవ్వూరు పోలీసువారు వారంటుపై 16-8-42 తారీకున అరెస్టుచేసి యిచ్చట స్థానిక జైలునం దుంచిరి. వారితో సుమారు మూడువందలమంది జనము పెద్దలు చిన్నల సంపు పోలీసుస్టేషను పైకి పోగా, చెదరిపోనందున 144 సెక్షనును ప్రయోగించి లాటీచార్జీ సల్పిరి. సంపు చెల్లా చెదరై పోయెను.

టెలిఫోను టెలిగ్రాపు తీగలు తెంపుట

రామచంద్రపురం, ఆగస్టు 17:— రామచంద్రపురం తాలూకాలో కూళ్ల, కోటిపల్లి గ్రామములమధ్య, ముచ్చిమిల్లి గ్రామముపద్ద పి. డబ్లుయు. డి. టెలిఫోను తీగలు కొన్ని ఫర్లాంగులు తెంపివేయబడ్డాయి.

రామచంద్రపురం ద్వారపూడి మధ్య పోస్టల్ టెలిగ్రాపు తీగ తెంపివేయబడింది. రామచంద్రపురం కాకినాడమధ్య చోడవరం గ్రామందగ్గర పోస్టల్ టెలిగ్రాపు తీగ తెంపివేయబడి చాలా స్తంభాలు తీసివేయబడ్డాయి. ఇతర అలజడి ఏమీ లేదు.

పొన్నూరు నిడుబ్రోలులలో కర్ఫ్యూ ఉత్తరువు

నిడుబ్రోలు, ఆగస్టు 17:— పొన్నూరు, నిడుబ్రోలులలో అధికారులు కర్ఫ్యూ ఉత్తరువును 144 సెక్షను అమలునందుంచుమని రాత్రిళ్లు జనసంచారం నిషేధించి ఆర్డరు అమలు పెట్టుమని చాటింపుచేయించిరి. రాత్రిళ్లు వైటికి రాకూడదు. అలా వైటికి వచ్చినవారు కాల్చివేయబడుదురని గ్రామములలో టముటమా వేయించిరి. మలబారు పోలీసువారు రాత్రిళ్లు గ్రామములలో తిరుగుచు కాపలా గాయుచున్నారు.

విజయనగరం విద్యార్థుల సమ్మె

విజయనగరం, ఆగస్టు 18:— ప్రస్తుత ప్రతిష్టంభన సందర్భమున ఇచ్చటి స్థానిక కళాశాలలు, హైస్కూళ్ల విద్యార్థులు బడికి వెళ్లకుండ నిన్నటిదినము నుండి సమ్మె ప్రారంభించిరి. సాయంకాలం పార్కులో విద్యార్థులు చాలమంది సమావేశమై చర్చించిరి. సమ్మె ఇంకను సాగుచున్నది.

ఒంగోలు విద్యార్థుల సమ్మె

ఒంగోలు, ఆగస్టు 17:— ఈవూరిలోని మునిసిపల్ హైస్కూలు విద్యార్థులు ఈనెల 14 తేదీన పాఠశాలకు వెళ్లుటమాని, పట్టణములోని యితర పాఠశాలల వద్దకు వెళ్లి విద్యార్థుల వెలుపలకు రమ్మని కోరిరి. స్థానిక మున్సిఫ్‌కోర్టులకు వెళ్లవలదని న్యాయవాదులను ప్రార్థించిన మీదట ఎవ్వరును కోర్టులకు వెళ్లలేదు. విద్యార్థులు ఊరేగింపుతో బయలుదేరి పట్టణ మంతటి నుకాణముల మూయించిరి. 15 తేదీ గూడ న్యాయవాదు లెవ్వరు కోర్టులకు వెళ్లలేదు. కాని దుకాణములన్ని తెరువబడినవి. నేడుగూడ మున్సిపల్ హైస్కూలు విద్యార్థులు, న్యాయవాదులలో ఏ ఒకరిద్దరోతప్ప మిగతవా రెవ్వరు కోర్టులకు వెళ్లలేదు.

హిందూపురము విద్యార్థుల సమ్మె

హిందూపురము, ఆగస్టు 18:— నిన్నటి రోజు హిందూపురములో, పూర్తిగా హర్తాలు జరిగెను. సాయంకాలము 5 ఘంటలకు, మధ్యాహ్నము 2 ఘంటలకు బయలుదేరిన విద్యార్థుల వూరేగింపు ఆసుపత్రి మైదానములో చేరిరి విద్యార్థులు జాతీయ నాయకులను విడుదల చేయవలసిన దనియు, సమ్మె సాగించవలసిన దనియు తీర్మానించిరి.

ఈ రోజు కూడ విద్యార్థులు సమ్మె సాగించుచున్నారు.

విజయవాడ కో. సెం. బాంకు సోదా

బెజవాడ, ఆగస్టు 17:— బెజవాడలో విద్యార్థులు స్కూల్సు కాలేజీలు మానివేసి గొప్ప వూరేగింపు జరిపిరి. స్కూల్సు తెరవబడియున్నవి. విద్యార్థులు లేరు.

బెజవాడలోని విజయవాడ కో-ఆపరేటివు సెంట్రలుబ్యాంకులో నిషేధ కరపత్రము లున్నవని పోలీసువారు సర్చి చేసిరి గాని, అందు ఏమీ దొరకలేదు. సదరుబ్యాంకు మేనేజరు ఇల్లుకూడా సర్చి చేసిరి. అచ్చటను ఏమీ దొరకలేదు.

తిరుపతిలో లాటీఛార్జి

తిరుపతి, ఆగస్టు 18:— నేటిదినం క్రొత్తపేటవద్ద సాయంకాలం బాలురు, పౌరులు వేనకువేలు కాంగ్రెసు మీటింగునకు చేరగానే జిల్లా మేజస్ట్రేటు, జిల్లా సూపరింటెండెంటు, చంద్రగిరి జాయింటు మేజస్ట్రేటు, తిరుపతి సబ్ మేజస్ట్రేటు రిజర్వుపోలీసులు తదితర పోలీసుఉద్యోగస్థులు సభాప్రదేశమునకు విచ్చేసిరి. చంద్రగిరి సబ్‌కలెక్టరు ప్రజలందరున్ను వెళ్లిపోవలసినదని కోరిన్ని ఎవరున్ను వెళ్లనందున, పోలీసువారు లాటీ ప్రయోగించిరి. కాని జనంపోలేదు.

ఈ లోపుగా వర్షం వచ్చినది. ప్రజలు వెళ్లసాగిరి. అధికారులున్ను వెడలిపోయిరి.

కాకినాడలో నిషేధపుటుత్తరువు

కాకినాడ, ఆగస్టు 17:— కాకినాడ నగరములోగాని, పదిమైళ్ళ చుట్టుప్రక్కలగాని కాంగ్రెసు సంస్థయొక్క ప్రస్తుత చర్యల బలపఱచుటకు కాంగ్రెసు పార్టీ లేక యితరపార్టీలుగాని, రహస్యస్థలమునగాని, లేక బహిరంగముగాగాని, ఉత్సవములు, సభలు, సమావేశాలు జరుపుట నిషేధించుచు తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు శ్రీ టి. భాస్కరరావునాయుడు గారు యీరోజున ఒకఉత్తరువు జారీచేసిరి.

జాతీయ నాయకుల అరెస్టుల యెడ అసమ్మతి తెలుపుటకుగాను యీరోజున కాకినాడలో హర్తాలు చేయబడెను. బజారులోను మార్కెటులోను దుకాణములన్నియు మూసివేయబడెను. కాలేజీ విద్యార్థులు చాలమంది మానిరి. కాలేజీవద్ద పికెటింగు 1 గం॥ వరకు ప్రశాంతముగానే జరిగెను.

నిన్న సాయంకాలము విద్యార్థులు 1000 మంది జాతీయ నాయకుల విడిపింపెట్టవలెనని కేకలువేయుచు పెద్దవూరేగింపు జరిపిరి.

నారాయణవరంలో నిరసనసభ

నారాయణవరం, ఆగస్టు 17:— 15వ తేదీ పగటియందు ఈ యూరిలోని అంగళ్లన్నియు మూసివేసి మహాత్మాగాంధి గారి పటముతో పురవీధులయందు ఊరేగించిరి. ఉదుపి, శ్రీ కల్యాణవేంకటేశ్వర స్వామివారి ఆలయముద్వద్ద శ్రీ సి. వి. రంగంశెట్టిగారి ఆధిపత్యమున నొక నిరసనసభ జరుపబడెను. ఆసభలో శ్రీకాంగ్రెసునాయకులను తక్షణమే విముక్తుల గావించి స్వాతంత్ర్యము నొసంగవలయునని తీర్మానించిరి.

రాజమహేంద్రవరం

ఆగస్టు 17:— నిన్న ఉదయము మ్యూజియము తోటలో సమావేశమైన విద్యార్థులపై కొద్దిగా లాటీప్రయోగము జరిగినది.

నిన్న సాయంకాలము పాలుదొంకలో రాజమండ్రి పట్టణకాంగ్రెసు సంఘ అధ్యక్షులగు శ్రీ సాలకోటేటి సూర్యప్రకాశరావుగారు బహిరంగసభలో ఉపన్యసించుచు శ్రీ మహాదేవదేశాయిగారి మరణమునకు తమ విషాదమును నెలబుచ్చిరి. ఎట్టి పరిస్థితులలోకూడ అహింసావ్రతము విడవనాడవద్దని సభికులను హెచ్చరించిరి. రైలుస్టేషనులు తనులచెట్టుట అక్రమమనిరి.

గూడూరులో

ఆగస్టు 17:— శ్రీ గాంధి మహాత్ముడు ప్రకాశం పంతులు నాయకుల అరెస్టునేసిన గవర్నమెంటు చర్యను గర్హిస్తూ గూడూరు హైస్కూలు విద్యార్థులు నేటి పరకు సమ్మెను జరిపిరి ప్రతిదినమును సభలు జరిపిరి.

ఈదినము గాంధిచౌకువద్దర నున్నేటి వీరస్వబ్రహ్మణ్యంగారి అధ్యక్షత్రింద బహిరంగ సభ జరిగెను. శ్రీ॥శ్రీ॥ మహాదేవదేశాయిగారి అకాలమరణమునకు సానుభూతిని తెలుపుచు తీర్మానించిరి.

ముత్తరాజు గోపాలరావు మన్నేపల్లి హనుమంతరావుగార్లు

గూడూరు సబ్‌జైలులో శ్రీ ముత్తరాజు గోపాలరావు మన్నేపల్లిహనుమంతరావుగార్లు డిమాండు చేయబడియున్నారు.

ప. గోదావరి జిల్లాబోర్డు అసమ్మతి

ఏలూరు, ఆగస్టు 17:— ఈనెల 15 వ తేదీన శ్రీ మల్పూరి రంగయ్యగారి అధ్యక్షతను జరిగిన ప. గోదావరి జిల్లాబోర్డు సమావేశమందు, కాంగ్రెసు నాయకుల నిర్బంధమున కసమ్మతి తెలుపుచు తీర్మాన మేకగ్రీవముగ ఆమోదింపబడెను. బోర్డు కార్యాలయములు, పాఠశాలలు 1 రోజు మూయుటకు కూడ తీర్మానింపబడెను. ఆప్రకారం నేడు జిల్లాబోర్డు కార్యాలయము మూయబడెను. కాని జిల్లాకలెక్టరు ఆర్డరుపై జిల్లాబోర్డు ఇంజనీరు ఆఫీసు, జిల్లా హెల్తాఫీసు మూయబడలేదు.

తాడేపల్లిగూడెం

ఆగస్టు 15:— కాంగ్రెసు నాయకుల అరెస్టుకు అసమ్మతి ప్రకటనగా నిన్న స్కూలు ఫైనలు విద్యార్థులు పెంటపాడు హైస్కూలుకు హాజరగుట మానిరి. పికెటింగు జరిపి యితరులు కొందరిని వెళ్లనీయలేదు.

యిచటి సబు మేజస్ట్రేటు పువ్వల సత్యనారాయణగారు నేడు నక్కా ఫకీరు (వంగీయ గూడెం) విష్ణుభట్ల సుబ్బరామయ్య (అవనిగడ్డ) పోణంగి సత్యనారాయణ రావు (ఏలూరు) గార్లు నిన్న టిక్కట్టులేకుండా ప్రయాణం చేయుచు, మాటిమాటికి గొలుసులాగి బండి నాపుట నేరములకు ఒకరికి రు 40లు జరిమానా చెల్లించనిచో ఒకొక్కరికి 40 దినాల సులభ ఖైదు విధించారు.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, ఆగస్టు 20:— (531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగెడ్డంసులు)

క్రొత్తరకం మెషిక్‌పప్పు ఆఫీసురకం		
,, ,,	52-4-0	
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి) వెల చెక్కురకం	97-8-0	
ఎక్సెల్లర్	100-0-0	
టెంకాయనూనె 38 పౌనులుగల డబ్బా 1-కి	12-5-9	
ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుసెల్లరు ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం	132-0-0	

చక్కెర

"సమస్తిపూరు"	37-4-9	

బంగారు వెండి ధరలు

చెన్నపురి, ఆగస్టు 20:—	1-30 గం.	
పవరను 1-కి (టోకుధర)	39-10-0	
పవరను 1-కి (చిల్లరధర)	39-12-0	
గోల్డుమూసా తులము 1-కి	53-0-0	
సీమవెండి తులము 100-కి (రెడి)	86-0-0	
వెండి తులం 1-కి	0-14-0	

ధాన్యపు ధరలు

మదరాసు, ఆగస్టు 20:—		
కందిపప్పు (ఆగ్రా) 195	22-6-9	22-8-9
పంజాబు సెనగలు 205	21-4-9	21-8-9
,, సెనగపప్పు 215	22-14-9	23-0-9
హిందుస్థాన్ సెనగలు 200	17-12-9	18-0-9
,, సెనగపప్పు 205	20-14-9	21-0-9
బ్లిమరు మైదాపిండి 196	24-10-9	24-12-9
తాళంచెవి మార్కు- తెల్లనిపిండి 196	23-15-9	24-0-9
పరాణి (200 పౌ)	19-8-9	19-12-9
కందులు 205 పౌ	18-0-9	18-12-9
ఉద్దులు (205 పౌ)	20-4-9	20-8-9

రత్నపురుషవలేహ్యం
బలము, యౌవనము, తేజస్సు నిచ్చును.
ఈశ్వర ఫార్మసీ, పి.బి.127. మద్రాసు.

కేవలం నిమిత్తమాత్రమే

ఈ కష్టకాలములో మనదేశముకొరకు, మనకొరకు నేడే చేయవలసిన పనులు, లేపటివరకు నిలిపియుంచకూడని పరిస్థితులలో గంటలు, నిమిషములుకూడ లెక్కలోనికి వచ్చును. మీపనులను సకాలములో నిర్వర్తించుకొనుడు. నమ్మకమయిన ఫేవర్ లూబా గడియారమును మీ మణికట్టుపై ధరించిన మీ రట్లు చేయగలరు.



FAVRE-LEUBA
AND COMPANY LIMITED
BOMBAY AND CALCUTTA

శుభ్రమైనది
రక్షణ ప్రదమైనది
జోడి మికలది
Glaxo
సులభముగా తయారుచేయవచ్చును.
గ్లాక్సో
ఉష్ణప్రదేశములలో బిడ్డలకు శ్రేయస్కరమైనది.

యుద్ధపు పూర్వధరలే ఉంచబడినవి.



ఉబ్బసపుదగ్గును వైద్యులంతా 'శ్వాసహారి'నే వాడుచున్నారు. 'శ్వాసహారి' అసలు రోగకారణములనే రూపుమాపి, శరీర తత్వమునకు ఏమీ చెడుపు కలుగనియ్యదు. ఒక్కమోతాదు వాడినగురక, కఫము తగ్గిపోవును. చక్కగా నిద్రపడుతుంది. ఆహారము బాగా జీర్ణమౌతుంది. మీ ఆరోగ్యం క్రమంగా చక్కబడుతుంది. ఊపిరితిత్తులు దార్ఢ్యమును పొందుతవి. ఉబ్బసపుదగ్గును నిశ్చేషముగా పోగొట్టగలమందు ఇదే. 8 ఔ॥ రు 2 8-0; 6 ఔ॥ రు 4-2-0; 12 ఔన్సులు రు 7-0-0. పెద్ద మందుల షాపులన్నిటిలోను దొరకును.

మదరాసు స్టాకిస్టులు:
అమృత రత్నాకర ఫార్మసీ, గోవిందప్పనాయక వీధి. శ్రీ కృష్ణన్ బ్రదర్స్, అంబుశెట్టి వీధి. అప్పా అండ్ కో, సైదాపేటలో.
మాన్యుఫాక్చరర్స్: డాక్టర్ పురోహిత్ ఫార్మసీ, కొల్హాపూర్.
ఉత్తరప్రత్యుత్తరములు ఇంగ్లీషులోనే.

పురోహిత్ స్వాసహారి

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street Madras.